# ఉద్భవ

స్త్రీ మరియు పిల్లల సంక్షేమం / స్వేచ్ఛ / హక్కుల మాస పత్రిక

Regn. No. 87195 (APTEL/2005/14638)

**Volume:19 Issue: 4 * July 2025 * Pages: 72 Rs.10**



Founder and Editor in Chief

**Dr. M. Madhava Vasu**

M.A., M.H.R., M.Phil (JMC), P.G.H.R., Ph.D., F.D.R. (Nalsar), B.P.R., DEE.



**Advisors:**

**Sri M. Madhusudhan Reddy**
Advocate

**Sri P. Balreddy**
Advocate

**Sri S. Mohan Rao**
Journalist

Kakinada Correspondent :
**Sri D. Venugopal Rao**


## లోపలి పేజీల్లో...


- లింగ సమానత్వం.. మనం చాలా దూరం 3
- రాజకీయ పదవుల్లోనూ మహిళల ప్రాతినిధ్యం అంతంతమాత్రమే 7
- లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం 11
- కీచక టీచర్‌కు 17 ఏళ్ల జైలు శిక్ష 18
- భర్తలను హతమారుస్తున్న భార్యలు 20
- గిరిజన మహిళల అక్రమ రవాణా 39
- మహిళలు ముట్టడిస్తే కట్టడి చేస్తాం 46
- భారత్‌లో తగ్గుతున్న జననాల రేటు 48
- డ్వాక్రా మహిళల పిల్లల చదువులకు భరోసా 59
- ప్రపంచంలో బడికెళ్లని పిల్లలు 27.2 కోట్లు 63
- దివ్యాంగుల కోసం రవాణా వ్యవస్థలో విస్తృత ఏర్పాట్లు 65



**UDBHAVA**
Edited, Printed, Published and Owned by **Dr. M. Madhava Vasu**
Published at 1-24-21/4, (24-387), Plot No.1, Sri Sai Nagar, Lothukunta, Alwal, Secunderabad - 500 015, Telangana, India. Phone: 040-27960130 - Mobile : +91 9848861801
email: madhavvasumanchiraju@gmail.com


**UDBHAVA**
Carries proudly the messages of society of all sections of people, especially women and children, downtrodden section of peoples rights and deprivation of any Human Rights to any section of people.


**DISCLAIMER**
The views, opinions and expressions in various ariticles, NGO and are those of Authors, Human Rights Watch, different news papers and PTI are their respective views and stature of UDBHAVA holds no responsibility.



**ACKNOWLEDGEMENT OF THE SOURCE**
The National Human Rights Commission news letters, State Human Rights Commission Reports, Mahila Commission reports, Articles of the News Papers, PTI reports, Monthly Magazines, Books and International Human Rights Watch, Andhra Pradesh and Telangana State Governments Schemes for Women and Children.

## సంపాదకీయం

# లింగ సమానత్వానికి ఇంకెన్నాళ్లు?!

ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతోంది... శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మునుపెన్నడూ లేనంత పురోగతి కనిపిస్తోంది. అంతరిక్షంలోకి మహిళలు సైతం ఇలా వెళ్లి అలా వచ్చేస్తున్నారు. స్త్రీ పురుష భేదం గతంతో పోలిస్తే తగ్గుముఖం పడుతోంది. మహిళలు అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతూనే ఉన్నారు. ఎందులోనూ తామేమీ తక్కువ కాదనే రీతిలో సవాళ్లను స్వాగతిస్తున్నారు. ఒత్తిళ్లను తట్టుకోవడంలోనూ ముందే ఉంటున్నారు. ఉన్నత పదవులను అలవోకగా సమర్థంగా నిర్వహిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రస్తుత ప్రపంచ మానవ సమాజంలో మహిళలు లేని రంగమే లేదంటే అతిశయోక్తి లేదు. ప్రపంచ మహిళ ఇలా ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటున్నా ఎక్కడో ఏదో వెలితి. పురుషులతో సమాన ప్రతిభ కనబరుస్తున్నా స్త్రీ అనే కారణంతో వివక్షకు గురిచేయడం, అభద్రత, లైంగిక దాడులనుంచి రక్షణ, వేతనాల్లో హెచ్చుతగ్గులు - వంటి అంశాల్లో మాత్రం ప్రపంచ మహిళకు నేటికీ ఎదురయ్యే సమస్యలే. ఏ హోదాలో ఉన్న మహిళ అయినా, రోజుకూలీకి వెళ్ళే గ్రామీణ యువతి అయినా ఈ వివక్ష నుంచి తప్పించుకోలేని పరిస్థితులు ఇప్పటికీ ఉన్నాయంటే సమానత్వం అనే వరం ఎప్పటికి అందుతుందనేది అంతుచిక్కని ప్రశ్నే.

ఎన్ని సవాళ్లు ఎదురైనా మహిళ ప్రయాణం ఆగడం లేదు. తన కాళ్లమీద తాను ధైర్యంగా నిలబడి సాధికారతను సాధించుకుంటోంది. అయినా ఆడపిల్ల పుట్టిందని పురిట్లోనే ఉసురు తీసే ఘటనలు మాత్రం ఆగడం లేదు. ఆడపిల్లకు జన్మనిచ్చిందని కోడల్ని ఆరళ్లు పెట్టే కుటుంబాలకూ కొదవ లేదు. కొడుకు పుట్టేవరకూ పిల్లల్ని కనాల్సిందేనన్న భర్తల సంఖ్య తక్కువేమీ లేదు. చదివించాలి, కట్నమిచ్చి పెళ్లిచేయాలి, పురుళ్లు వంటి ఇతరత్రా భవిష్యత్తులో ఎదురయ్యే ఖర్చులే ఆడపిల్ల అంటే భయపడే పరిస్థితులు నేటికీ చాలా కుటుంబాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. దీని ప్రభావం స్త్రీ-పురుష సంఖ్యలో వ్యత్యాసానికి కారణమవుతోంది. వీటితో పాటు ఒక్క సంతానానికే నవతరం జంటలు పరిమితం కావడం... కొంతకాలం పిల్లలు వద్దనుకునే దంపతులు... మహిళలకు ఇంటా బయటా ఒత్తిళ్లతో ఫెర్టిలిటీ సామర్థ్యం తగ్గడం కూడా లింగ సమానత్వంపై ప్రభావం చూపుతోంది. సాధికారతలో మహిళలు గతంలో కంటే ముందంజలో ఉండటం శుభపరిణామమే అయినా పూర్తిస్థాయి సమానత్వానికి ఇంకెన్నాళ్లు పడుతుందనేది ప్రశ్నార్థకమే.

# లింగ సమానత్వం.. మనం చాలా దూరం

## మహిళ, పురుష సమానత్వంలో అట్టడుగున భారత్

## గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్‌లో రెండు స్థానాలు కిందికి..

## 129వ స్థానం నుంచి 131కి పడిపోయిన వైనం

## తొలి స్థానంలో ఐస్‌లాండ్.. 16 ఏళ్లుగా నెంబర్ వన్



మానవ హక్కులు కేవలం పురుషులకే కాదని, మహిళలకూ సంపూర్ణంగా వర్తిస్తాయని ఏ దేశమైతే చిత్తశుద్ధితో అమలుచేస్తుందో, పాలకులు ఎంతగా కంకణబద్ధులై ఉంటారో ఆ దేశంలో మహిళల గౌరవమే కాదు, లింగ సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. పాలకుల మాటలకూ, చేతలకూ పొంతన లేనంత కాలమూ మహిళల సాధికారతలోనే కాదు, కనీస వేతనాలు కూడా దక్కని స్థితి ఏర్పడుతుంది. తల్లి గర్భంలోనే వివక్ష పురుడు పోసుకుంటున్న నేటియుగంలో స్త్రీ పురుష సంఖ్యలో వ్యత్యాసానికి తొలి బీజం పడినట్లే. ఆడపిల్లే జన్మించాలని కోరుకునే తల్లిదండ్రులు లెక్కకు మించి ఉన్నా ఇంకా చాలా దేశాల్లో ఆడ శిశువును గర్భంలోనో, పురిట్లోనో ఊపిరి తీసేసే ఉదంతాలు తక్కువేమీ కాదు. చంపటానికి మనసొప్పని వారు చెత్తకుండీల్లో గిరాటేసి మరీ వెళ్లిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని 148 దేశాల్లో లింగ సమానత్వ స్థితిగతులపై 'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ - 2025'ను వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసింది. మహిళ, పురుష సమానత్వం విషయంలో భారత్ అట్టడుగున 131వ స్థానంలో నిలిచింది.2024తో పోలిస్తే

*మహిళ, పురుషుల జనసంఖ్యకు సంబంధించిన 'ప్యారిటీ స్కోర్' విషయంలోనూ భారత్ అట్టడుగున ఉండిపోయింది. భారత్‌కు 64.1 శాతం 'ప్యారిటీ స్కోర్' వచ్చిందని డబ్ల్యూఈఎఫ్ వెల్లడించింది. ప్యారిటీ స్కోర్ 1 ఉన్న ప్రాంతం లేదా దేశంలో మహిళ, పురుష జనసంఖ్య సరిసమానంగా ఉన్నట్టుగా పరిగణిస్తారు. ఈ విభాగంలో దక్షిణాసియాలో అత్యల్ప ర్యాంకింగ్ పొందిన దేశాల సరసన భారత్ నిలిచిందని నివేదిక పేర్కొంది.*

ఈ ఏడాదిలో భారత ర్యాంకింగ్ రెండు స్థానాలు దిగజారింది. గతేడాది 129వ స్థానంలో నిలిచిన భారత్ ఈసారి 131వ ర్యాంకుకు చేరింది. మహిళ, పురుషుల జనసంఖ్యకు సంబంధించిన 'ప్యారిటీ స్కోర్' విషయంలోనూ భారత్ అట్టడుగున ఉండిపోయింది. భారత్‌కు 64.1 శాతం 'ప్యారిటీ స్కోర్' వచ్చిందని డబ్ల్యూఈఎఫ్ వెల్లడించింది. ప్యారిటీ స్కోర్ 1 ఉన్న ప్రాంతం లేదా దేశంలో మహిళ, పురుష జనసంఖ్య సరిసమానంగా ఉన్నట్టుగా పరిగణిస్తారు. ఈ విభాగంలో దక్షిణాసియాలో అత్యల్ప ర్యాంకింగ్ పొందిన దేశాల సరసన భారత్ నిలిచిందని నివేదిక పేర్కొంది. వరుసగా 16వ సారి ఈ జాబితాలో తొలి స్థానంలో ఐస్‌లాండ్ నిలిచింది. 2వ స్థానంలో ఫిన్‌లాండ్, 3వస్థానంలో నార్వే, 4వ స్థానంలో యూకే, 5వ స్థానంలో న్యూజిలాండ్ నిలిచాయి. లింగ సమానత్వ సూచీ రూపకల్పన కోసం 4 కీలక అంశాలను డబ్ల్యూఈఎఫ్ పరిగణనలోకి తీసుకుంది. ఆర్థిక భాగస్వామ్యం - అవకాశాలు, విద్యాపరమైన స్థితిగతులు, ఆరోగ్య- జీవన స్థితిగతులు, రాజకీయ సాధికారత ఆధారంగా ఈ ర్యాంకులు కేటాయించింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు మునుపటి కంటే బాగా మెరుగుపడింది. దీంతో ఆర్థిక వ్యవహారాల విభాగంలో అదనంగా 0.3 పాయింట్లను భారత్ సాధించింది. దేశంలోని మహిళ, పురుషుల ఆర్థిక భాగస్వామ్యం పెరగడంతో అదనంగా 0.9 పాయింట్లతో 'ఆర్థిక భాగస్వామ్యం - అవకాశాల' కేటగిరీలో మొత్తం 40.7 శాతం ప్యారిటీ స్కోర్‌ను సాధించింది. భారత్‌లోని మహిళ, పురుషుల ఆదాయ అంచనాల ప్యారిటీ స్కోర్ 28.6 శాతం నుంచి 29.9 శాతానికి పెరిగింది. భారత్‌లోని వివిధ ఉపాధి కార్యకలాపాల్లో మహిళ, పురుష కార్మికుల భాగస్వామ్యం అనేది గతేడాది స్థాయిలోనే 45.9 శాతంగా కొనసాగుతోంది. ఈవిభాగంలో ఇప్పటివరకు భారత్ సాధించిన గరిష్ఠ పురోగతి ఇదే. విద్యాపరమైన అవకాశాలను అందిపుచ్చుకునేందుకు భారత్‌లోని పురుషులతో మహిళలు పోటీపడుతున్నారు. దీనివల్ల విద్యాపరమైన స్థితిగతుల కేటగిరిలో భారత్‌కు అత్యధికంగా 97.1 శాతం ప్యారిటీ స్కోర్ వచ్చింది. ఆరోగ్య- జీవన

స్థితిగతుల విభాగంలోనూ భారత్ మెరుగైన ప్యారిటీ స్కోర్‌ను సాధించింది. దేశంలోని మహిళ, పురుష జనాభా నిష్పత్తి, మహిళ, పురుషుల ఆరోగ్యకర ఆయుర్దాయాల్లో పెరుగుదల ఏటా జన్మిస్తున్న ఆడ, మగ పిల్లలు వంటి విభాగాల్లో భారత్ ప్యారిటీ స్కోరు మెరుగుపడింది. చాలా ప్రపంచ దేశాలకు సరిసమాన స్థాయిల్లోనే భారత్‌లోనూ మహిళ, పురుషుల ఆయుర్దాయాలు ఉన్నాయి. అయితే మునుపటితో పోలిస్తే భారత్‌లో కొంతమేర ఆయుర్దాయాలు తగ్గాయి. రాజకీయ సాధికారత విభాగంలో భారతదేశ ప్యారిటీ స్కోర్ మునుపటి కంటే 0.6 పాయింట్లు మేర తగ్గింది. 2025లో భారత పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం అనేది 14.7 శాతం నుంచి 13.8 శాతానికి తగ్గింది. 2023 నాటి స్థాయితో పోలిస్తే గత రెండేళ్లుగా ఈ విభాగంలో భారతదేశ ప్యారిటీ స్కోరు తగ్గుతూనే ఉంది. భారత ప్రభుత్వంలోని మంత్రి పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం 6.5 శాతం నుంచి 5.6 శాతానికి డౌన్ అయింది. ఈ విభాగంలో ప్యారిటీ స్కోర్ 5.9 శాతంగా నమోదైంది. 2019లో ఈ విభాగంలో భారత్ అత్యధికంగా 30 శాతం ప్యారిటీ స్కోర్‌ను సాధించింది.

రాజకీయ సాధికారత విభాగంలో భారతదేశ ప్యారిటీ స్కోర్ మునుపటి కంటే 0.6 పాయింట్లు మేర తగ్గింది. 2025లో భారత పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం అనేది 14.7 శాతం నుంచి 13.8 శాతానికి తగ్గింది. భారత ప్రభుత్వంలోని మంత్రి పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం 6.5 శాతం నుంచి 5.6 శాతానికి డౌన్ అయింది. ఈ విభాగంలో ప్యారిటీ స్కోర్ 5.9 శాతంగా నమోదైంది

'గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ - 2025'లో అనూహ్యంగా బంగ్లాదేశ్ ర్యాంకింగ్ మెరుగుపడింది. రాజకీయ సాధికారత, ఆర్థిక భాగస్వామ్యం వంటి విభాగాల్లో దక్షిణాసియాలోనే అత్యంత మెరుగ్గా బంగ్లాదేశ్ రాణించింది. ఒకేసారి ఏకంగా 75 ర్యాంకులు జంప్ చేసి ప్రపంచంలో 24వ ర్యాంకుకు చేరింది. భారత్ పొరుగుదేశాలైన పాకిస్థాన్ 148, మాల్దీవులు 138, శ్రీలంక 130, నేపాల్ 125, భూటాన్ 119 స్థానాల్లో నిలిచాయి.

## అత్యున్నత నాయకత్వ స్థానాల్లో మహిళలు తక్కువే

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సగటున 68.8 శాతం మేర లింగ అంతరాలు ఉన్నాయని డబ్ల్యూఈఎఫ్ నివేదిక తెలిపింది. కరోనా సంక్షోభ కాలం తర్వాత లింగ అంతరాలు చాలామేరకు తగ్గాయని పేర్కొంది. ప్రస్తుత గణాంకాల ప్రకారం ప్రపంచదేశాల్లో

పూర్తిస్థాయిలో లింగసమానత్వం సాకారం కావాలంటే మరో 123 ఏళ్లు పడుతుందని డబ్ల్యూఈఎఫ్ అంచనా వేసింది. విద్యా అవకాశాలను అందుకుంటూ, ఆరోగ్యాన్ని పొందుతూ రాజకీయ, ఆర్థిక సాధికారతను సాధించే విషయాల్లో ప్రపంచవ్యాప్తంగా సగటున 95 శాతానికిపైగా ప్యారిటీ స్కోర్లు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. ప్రపంచదేశాల్లో ఉపాధి పొందుతున్న మానవ వనరుల్లో 41.2 శాతం మంది మహిళలు ఉన్నప్పటికీ, అత్యున్నత నాయకత్వ స్థానాల్లో కేవలం 28.8 శాతం మందే మహిళలు ఉన్నారని డబ్ల్యూఈఎఫ్ గుర్తించింది.

## లింగ సమానత్వం క్రమంగా పెరుగుతోంది

### సాదియా జాహిదీ, మేనేజింగ్ డైరెక్టర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్



"ప్రపంచ దేశాల్లో లింగ సమానత్వం క్రమంగా పెరుగుతోంది. పురుషులతో సమానంగా మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నాయి. మహిళ, పురుష జనాభా నిష్పత్తిలోనూ హేతుబద్ధమైన మార్పు కనిపిస్తోంది. ఇవన్నీ మెరుగవుతున్న ప్రపంచదేశాల ఆర్థిక స్థితిగతులకు నిదర్శనాల లాంటివి" అని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ సాదియా జాహిదీ తెలిపారు.



# రాజకీయ పదవుల్లోనూ మహిళల ప్రాతినిధ్యం అంతంతమాత్రమే

## ఐక్యరాజ్యసమితి మహిళ తాజా ప్రచురణ నివేదిక

కార్యనిర్వాహక పదవుల్లో మహిళల రాజకీయ నాయకత్వం కేవలం స్తబ్దుగా ఉండటమే కాదు - తిరోగమనం చెందుతోందని ఐక్యరాజ్యసమితి మహిళా తాజా ప్రచురణ, మహిళా రాజకీయ నాయకులు 2025 వెల్లడించింది. దేశాధినేతలు లేదా ప్రభుత్వ అధిపతులుగా మరియు కీలక మంత్రి పదవులలో మహిళల ప్రాతినిధ్యం నిరంతరం తక్కువగా ఉండటం విస్తృతమైన అడ్డంకులను మరియు రాజకీయ నాయకత్వంలో లింగ సమానత్వానికి బలహీనమైన మరియు అసమాన నిబద్ధతను హైలైట్ చేస్తుంది. నేడు, కేవలం 27 దేశాలు మాత్రమే మహిళా దేశాధినేత లేదా ప్రభుత్వం నేతృత్వంలో ఉన్నాయి - ఐదు సంవత్సరాల క్రితం 21 దేశాలుగా ఉండగా, 103 దేశాలలో అత్యున్నత కార్యనిర్వాహక కార్యాలయంలో మహిళ ఎన్నడూ లేనంతగా. ఈ అసమతుల్యత మంత్రిత్వ శాఖల ప్రాతినిధ్యంలో కూడా ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మంత్రిత్వ శాఖలకు నాయకత్వం వహించే క్యాబినెట్ సభ్యుల పదవుల్లో మహిళలు కేవలం 22.9 శాతం మాత్రమే ఉన్నారు - 2024లో ఇది 23.3 శాతంగా ఉంది, ఇది మహిళా క్యాబినెట్ మంత్రుల సంఖ్యలో మొదటిసారిగా నమోదైన తగ్గుదలను సూచిస్తుంది. కనీసం 50 శాతం మంది మహిళలు ఉన్న సమాన మంత్రివర్గాల సంఖ్య గత సంవత్సరం 15 నుండి కేవలం తొమ్మిదికి

పడిపోయింది. అదే సమయంలో, మంత్రి పదవుల్లో మహిళలు లేని దేశాల సంఖ్య గత సంవత్సరంలోనే ఏడు నుండి తొమ్మిదికి పెరిగింది. ఇప్పటికీ సమానత్వం సాధించడానికి చాలా దూరంగా ఉన్నప్పటికీ, యూరప్ మరియు ఉత్తర అమెరికా (31.4 శాతం) మరియు లాటిన్ అమెరికా మరియు కరేబియన్ (30.4 శాతం) వంటి ప్రాంతాలు ప్రపంచ మహిళా క్యాబినెట్ మంత్రుల వాటాలో ముందంజలో ఉన్నాయి, అయితే మధ్య మరియు దక్షిణ ఆసియా కేవలం 9 శాతంతో గణనీయంగా వెనుకబడి ఉన్నాయి. “మనకు అందరినీ కలుపుకొని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉన్న తరుణంలో ప్రపంచం మహిళా రాజకీయ నాయకత్వం క్షీణిస్తోందని చూస్తోంది “ అని UN మహిళా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిమా బహౌస్ అన్నారు. “అత్యున్నత స్థాయి నాయకత్వం నుండి మహిళలు మినహాయించబడినప్పుడు, మనమందరం కోల్పోతాము. ఎందుకంటే సమాజాలు లింగ సమతుల్య నాయకత్వం సాధ్యం చేసే మరింత సమానమైన, ప్రతిస్పందనాత్మక పాలనను కోల్పోతాయి.” మహిళల హక్కులపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రాతినిధ్యం తగ్గుతోంది, దీనికి తోడు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రాజకీయాల్లో మహిళలను లక్ష్యంగా చేసుకుని విస్తృతంగా హింస చెలరేగుతోంది. భౌతిక ప్రదేశాలు మరియు డిజిటల్



ప్లాట్‌ఫామ్‌లలో విస్తరించి ఉన్న ఈ హింస, చాలా మంది మహిళలు రాజకీయ నాయకత్వంలోకి ప్రవేశించకుండా లేదా కొనసాగించకుండా నిరోధిస్తుంది, ప్రాతినిధ్యంలో లింగ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది.

ప్రస్తుత లింగ నిబంధనలు మరియు పద్ధతులు క్యాబినెట్ పోర్ట్‌ఫోలియోల కేటాయింపును గణనీయంగా ప్రభావితం చేస్తాయి. రక్షణ (87 శాతం), ఆర్థిక మరియు ఆర్థిక వ్యవహారాలు (84 శాతం) మరియు విదేశాంగ వ్యవహారాలు (82 శాతం) వంటి జాతీయ మరియు ప్రపంచ ప్రాధాన్యతలను నిర్ణయించే క్యాబినెట్ పదవులను పురుషులు అధికంగా కలిగి ఉన్నారు. లింగ సమానత్వం (87 శాతం) మరియు కుటుంబ మరియు పిల్లల వ్యవహారాలు (71 శాతం) వంటి పదవులకు మహిళలు ఎక్కువగా నియమితులవుతున్నారు. ప్రభుత్వ విధానం మరియు చర్యలో లింగ సమానత్వాన్ని పొందుపరచడానికి కీలకమైన సంస్థ అయిన లింగ సమానత్వ మంత్రిత్వ శాఖల సంఖ్య తగ్గడం ఈ సవాళ్లకు తోడుగా ఉంది. 2020లో, సుమారు 80 మంత్రిత్వ శాఖలు ఉన్నాయి, 2024లో 76కి మరియు 2025లో 74కి తగ్గాయి. కార్యనిర్వాహక నియామకాలు, కోటాలు వంటి తాత్కాలిక ప్రత్యేక చర్యలను ఉపయోగించడం మరియు రాజకీయ హింసకు వ్యతిరేకంగా బలమైన రక్షణల ద్వారా ప్రభుత్వాలు మరియు రాజకీయ నాయకులు ధైర్యంగా, అత్యవసరంగా చర్య తీసుకోవాలని UN మహిళలు పిలుపునిస్తున్నారు.

“నిర్ణయం తీసుకోవడంలో మహిళల పూర్తి, సమాన మరియు అర్థవంతమైన భాగస్వామ్యం కేవలం న్యాయం యొక్క విషయం మాత్రమే కాదు - బీజింగ్ ప్లాట్‌ఫామ్ ఫర్ యాక్షన్ మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల వాగ్దానాలను నెరవేర్చడానికి ఇది చాలా అవసరం. నిబద్ధతలను నిర్దిష్ట చర్యగా మార్చాల్సిన సమయం ఇది “ అని బహౌస్ స్పష్టం చేశారు.

భౌతిక ప్రదేశాలు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో విస్తరించి ఉన్న ఈ హింస, చాలా మంది మహిళలు రాజకీయ నాయకత్వంలోకి ప్రవేశించకుండా లేదా కొనసాగించకుండా నిరోధిస్తుంది, ప్రాతినిధ్యంలో లింగ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది. ప్రస్తుత లింగ నిబంధనలు మరియు పద్ధతులు క్యాబినెట్ పోర్ట్‌ఫోలియోల కేటాయింపును గణనీయంగా ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వ విధానం మరియు చర్యలో లింగ సమానత్వాన్ని పొందుపరచడానికి కీలకమైన సంస్థ అయిన లింగ సమానత్వ మంత్రిత్వ శాఖల సంఖ్య తగ్గడం ఈ సవాళ్లకు తోడుగా ఉంది.




# ప్రేమ ఉన్మాదంగా మారితే..
# అనుక్షణం మరణభయమే

**తస్మాత్ జాగ్రత్త**

## కోల్‌కతాలో మరో దారుణం

# లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో మళ్లీ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. దక్షిణ కోల్‌కతా కస్బా ఏరియాలోని లా కాలేజీ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరగడం సంచలనమైంది. దీంతో మరోసారి రాష్ట్రంలోని విద్యా సంస్థలలో విద్యార్థుల భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించి కాలేజీ మాజీ విద్యార్థితో పాటు, ప్రస్తుతం కాలేజీలో చదువుతున్న మరో ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 25వ తేదీ రాత్రి 7.30-8.50 గంటల మధ్య కస్బా లా కాలేజీ క్యాంపస్‌లో సామూహిక అత్యాచార ఘటన చోటుచేసుకుంది. దీనిపై బాధిత విద్యార్థిని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ముగ్గురు అనుమానితులను కస్టడీలోకి తీసుకున్నారు. కాలేజీ యాజమాన్యం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో వివిధ వర్గాల ప్రజల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాధితురాలి ఫిర్యాదుతో జయిబ్ అహ్మద్ (19), మనోజిత్ మిశ్రా (31) అనే ఇద్దరు కాలేజీ విద్యార్థులను సాయంత్రం అరెస్టు చేశారు. వారిని విచారించిన అనంతరం ఇదే కాలేజీలో చదువుకున్న మాజీ విద్యార్థి ప్రమిత్ ముఖోపాధ్యాయ్ (20)ను పోలీసులు అతని నివాసంలో అరెస్టు చేశారు. నిందితుల

### నిందితుల అరెస్టు.. పెల్లుబికిన నిరసన



నుంచి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రమిత్ ముఖోపాధ్యాయ్‌ను ఈ కేసులో కీలక నిందితుడిగా చెబుతున్నారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం చిత్తరంజన్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో నిందితులను అలిపోర్ అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారిని కోర్టు రిమాండ్‌కు పంపింది.



## కాళ్లు పట్టుకున్నా కనికరించలేదు.. హాకీ స్టిక్‌తో చితక్కొట్టి మరీ!

బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసి, తనకు ఎదురైన భయానక పరిస్థితులను వివరించారు. కాళ్లు పట్టుకుని బతిమిలాడినా వదల్లేదని బాధితురాలు పోలీసులకు తెలిపారు. ఎంతవద్దన్నా కనికరంగా లేకుండా దారుణంగా ప్రవర్తించినట్లు చెప్పారు. ఫోన్‌లో రికార్డు కూడా చేశారని కన్నీరుపెట్టారు. ప్రధాన నిందితుడైన మోనోజిత్ మిశ్రా (31)ను ఎంతగా ప్రాధేయపడినా వదిలిపెట్టలేదని వెల్లడించారు. మరో ఇద్దరు విద్యార్థులు జుబీర్ అహ్మద్ (19), ప్రామిత్ ముఖర్జీ (20)లతో కలిసి తనపై హాకీ స్టిక్‌తో దాడి చేశారని చెప్పారు. సెక్యూరిటీ గార్డు రూమ్‌లోకి బలవంతంగా లాక్కెళ్లి అత్యాచారానికి ఒడిగట్టారని చెప్పారు. చాలా భయపడ్డానని, ఏడుస్తూ వదిలిపెట్టాలని వేడుకున్నానని తెలిపారు. ఆస్పత్రికి తీసుకెళ్లాలని కోరినా కనీసం సహాయం చేయలేదని వెల్లడించారు. ప్రధాన నిందితుడు అత్యాచారం చేస్తుంటే మిగతా ఇద్దరూ ఫోన్‌లో రికార్డ్ చేశారని, ఆ తర్వాత బెదిరించారని తెలిపారు. అయితే మోనోజిత్ ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్ విద్యార్థి విభాగమైన తృణమూల్ కాంగ్రెస్ ఛత్ర పరిషత్ దక్షిణ కోల్‌కతా జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నాడు. కొంతకాలం క్రితం తనను పెళ్లి చేసుకోవాలని అతడు బాధితురాలను ప్రతిపాదించాడు. కానీ ఆమె అందుకు నిరాకరించి, బాయ్ ఫ్రెండ్ ఉన్నాడని చెప్పారు. దీంతో దారుణానికి పాల్పడినట్లు సమాచారం. బాధితురాలి ఫిర్యాదు మేరకు కస్బా




పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పోలీసులు చెప్పారు.

## సెక్యూరిటీ గార్డు అరెస్టు

కోల్‌కతా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచార ఘటనలో స్థానిక పోలీసులు కళాశాల సెక్యూరిటీ గార్డును తాజాగా అరెస్టు చేశారు. ఘటన గురించి ఫిర్యాదు చేయడంలో అతడు విఫలమయ్యాడని తేల్చారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం, విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన సమయంలో సెక్యూరిటీ గార్డు ఆ పరిసరాల్లోనే ఉన్నాడు. నిందితుడి సూచనల మేరకు అతడు గార్డు రూమ్‌లో బాధితురాలిని ఒంటరిగా వదిలి వెళ్లిపోయాడు. సహాయం కోసం ఆమె పలుమార్లు వేడుకున్నా అతడు జోక్యం చేసుకోలేదు. ఈ ఘటన గురించి కాలేజీ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయడం సెక్యూరిటీ గార్డు బాధ్యత. కానీ అతడు ఇవేవీ చేయలేదని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయం సెక్యూరిటీ గార్డును ప్రశ్నించినప్పుడు స్పష్టమైందని అన్నారు. ఈ నేపథ్యంలో అతడిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది.

## సుమోటాగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్

మరోవైపు, ఘటనపై జాతీయ మహిళా కమిషన్ ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ దుర్మార్గపు ఘటనను సుమోటోగా తీసుకుంది. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, మూడు రోజుల్లో నివేదిక అందించాలని కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది. బాధితురాలికి వైద్య, మానసికపరమైన, న్యాయపరమైన సహకారం అందించాలని సూచించింది.

# కాలేజీలో అడుగుపెట్టినప్పటినుంచే ఆమెపై వేధింపులు

## ప్లాన్ ప్రకారమే లా విద్యార్థినిపై అత్యాచారం

కోల్‌కతాలోని లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో కీలక నిందితుడైన మనోజిత్ మిశ్రా గురించి కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. మిశ్రాకు, అతనికి సహకరించిన ఇద్దరు నిందితులు ప్రతిమ్ ముఖర్జీ, జైద్ అహ్మద్‌కు చాలాకాలంగా కాలేజీలో విద్యార్థినులను వేధించిన పూర్వ చరిత్ర ఉంది. అత్యాచార బాధితురాలు తొలిరోజు కాలేజీలో అడుగుపెట్టినప్పుడు కూడా ఆమెను వేధించారు. తాజా ఘటనకు ముందు కూడా ఆమెను వేధించి రికార్డు చేసిన దృశ్యాలతో బ్లాక్‌మెయిల్ చేయాలని ప్రయత్నాలు చేసినట్టు పోలీసులు తాజాగా వెల్లడించారు. ముందస్తు ప్లాన్ ప్రకారమే ఈ మొత్తం వ్యవహారం జరిగిందని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఈ ముగ్గురు నిందితులు మొబైల్ ఫోన్ల ద్వారా పలువురు విద్యార్థినులను వేధించే వారని, వాటితో తరచూ బ్లాక్‌మెయిల్ చేసేవారని పోలీసులు గుర్తించారు. న్యాయ విద్యార్థినిపై జూన్ 25న అత్యాచారం జరిగినప్పటి వీడియో క్లిప్‌ను ఎవరికైనా షేర్ చేశారా అనే దానిపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారు.

## మిశ్రాపై పలు పీఎస్‌లలో ఎఫ్ఐఆర్‌లు

లా విద్యార్థినిపై అత్యాచారం ఘటనలో కీలక నిందితుడైన మిశ్రాపై గతంలో కాళీఘాట్, కస్బా, అలిపోర్, హరిదేవ్‌పూర్, టోలీగంజ్ పోలీసు స్టేషన్లలో కూడా ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్టు తెలుస్తోంది. లా కాలేజీ పూర్వవిద్యార్థి అయిన మిశ్రా అదే కాలేజీలో కాజువల్ బేసిస్‌లో పని చేస్తున్నాడు. కాంట్రాక్ట్ బేస్‌పై 45 రోజుల క్రితం అతన్ని కాలేజీ గవర్నింగ్ బాడీ నియమించినట్టు వైస్ ప్రిన్సిపాల్ నయన ఛటర్జీ తెలిపారు. కాగా, లైంగిక వేధింపులు, దాడి, విధ్వంసం, దొంగతనం వంటి పలు కేసుల్లో మిశ్రాపై గతంలో ఛార్జిషీట్లు నమోదయ్యాయని, అతనొక హిస్టరీ షీటర్ అని కథనాలు వెలువడుతున్నాయి. కాళీ ఘాట్‌లోని ఓ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన మిశ్రా తండ్రి ఒక ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్నారు. అయితే మిశ్రా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం, తరచూ గొడవలు పడుతుండటం కారణంగా ఏడాదిగా అతనికి దూరంగా ఉంటున్నట్టు అతని తండ్రి రాబిన్ మిశ్రా తెలిపారు.

## 30 ఏళ్ల క్రితం రూ.500 లంచం

# 70 ఏళ్ల వయసులో జైలు శిక్ష

### ఏడాది జైలుశిక్ష, రూ.1000 జరిమానా విధించిన సుప్రీంకోర్టు



30 ఏళ్ల క్రితం ఓ రైతు నుంచి రూ.500 లంచం తీసుకున్న కేసులో రిటైర్డ్ గ్రామ రెవెన్యూ ఉద్యోగికి సుప్రీంకోర్టు ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. దీంతో లంచం తీసుకున్న రెవెన్యూ ఉద్యోగి నగేశ్ డొండు శివంగేకర్ (70) ప్రస్తుతం కర్ణాటక బెళగావిలోని హిందల్గా సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అయితే తనకు అనుకూలంగా వచ్చిన తీర్పును వినడానికి ఫిర్యాదు చేసిన రైతు ఇప్పుడు లేరు. ఆయన ఐదేళ్ల క్రితమే చనిపోయారు. 1995లో నగేశ్ రూ.500 లంచం తీసుకుంటూ లోకాయుక్త పోలీసులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రైతు లక్ష్మణ్ రుక్కన్న కటంబాలే తన వ్యవసాయ భూమికి సంబంధించిన ఆర్టీసీ (రెవెన్యూ, టెనెన్సీ, క్రాప్స్ రికార్డు) కోసం నాగేశ్‌ను సంప్రదించారు. తన సోదరుల మధ్య ఆస్తుల పంపకం జరిగిందని, తన వాటాకు వచ్చిన భూమిని తన పేరు మీదకు మార్చాలని నగేశ్‌ను అడిగారు. అయితే ఆర్టీసీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు నాగేశ్ లంచం డిమాండ్ చేశాడు. దీనితో లక్ష్మణ్ లోకాయుక్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పోలీసులు నాగేశ్‌ను లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు. 2006 జూన్ 14న ప్రత్యేక కోర్టు నాగేశ్‌ను దోషిగా తేల్చి, ఏడాది కఠిన కారాగార శిక్ష విధించింది. రూ.1000 జరిమానా కూడా విధించింది. అయితే నగేశ్ ఈ తీర్పును ధార్వాడ్‌లోని కర్ణాటక హైకోర్టు సర్క్యూట్ బెంచ్‌లో సవాలు చేశాడు. 2012 మార్చి 9న హైకోర్టు అతనికి అనుకూలంగా తీర్పు చెప్పింది. దీనితో లోకాయుక్త పోలీసులు ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు.

2025 జూన్ 18న సుప్రీంకోర్టు- ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో గత 10 సంవత్సరాలుగా విశ్రాంత జీవితం గడుపుతున్న నగేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి హిందల్గా జైలుకు తరలించారు. "చివరికి ఆలస్యంగా అయినా న్యాయం జరిగింది. ఈ తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది" అని లక్ష్మణ్‌కు సన్నిహితుడైన రైతు నాయకుడు అప్పాసాహెబ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ తీర్పు నేపథ్యంలో లక్ష్మణ్ దాన గుణాన్ని కడోలీ గ్రామ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఆయన ఆర్థిక స్థోమత అంతంత మాత్రమే అయినా చెన్నై వరద బాధితుల కోసం రూ.5000 విరాళంగా ఇచ్చారని, అంతేకాకుండా, గ్రామంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇచ్చేవారని చెబుతున్నారు.

# భార్య సంపాదిస్తున్నా భర్త భరణం చెల్లించాల్సిందే

## విడాకుల కేసులో బొంబాయి హైకోర్టు తీర్పు



భార్యాభర్తల విడాకుల కేసులో బొంబాయి హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. భర్తతో ఉన్నప్పుడు భార్య ఎలాంటి జీవన ప్రమాణాలను కొనసాగించిందో, విడాకులు తీసుకునే వరకు అలాంటి జీవనాన్ని కొనసాగించే హక్కు ఆమెకు ఉందని తేల్చి చెప్పింది. అందుకే భార్య సంపాదించినా, భర్త కచ్చితంగా 'భరణం' చెల్లించాల్సిందేనని ధర్మాసనం స్పష్టం చేసింది. భార్య సంపాదిస్తున్నారన్న కారణంతో ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడం సరికాదని పేర్కొంది. భార్య తన వైవాహిక జీవితంలో అలవాటుపడిన జీవన శైలిని కొనసాగించేందుకు ఆమెకు పూర్తి హక్కు ఉందని జస్టిస్ మంజుషా దేశ్‌పాండే ఏకసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. 2023 ఆగస్టులో బాంద్రా కుటుంబ న్యాయస్థానం విడాకులు మంజూరు అయ్యే వరకు భర్త తన భార్యకు నెలకు రూ.15,000 పోషణ ఖర్చులుగా చెల్లించాలని ఆదేశించింది. ఆ ఆదేశాలకు వ్యతిరేకంగా భర్త బొంబాయి హైకోర్టును ఆశ్రయించాడు. తన భార్య స్వయం ఉపాధి పొందుతోందని, ఆమె ఖర్చులతో పోలిస్తే తన ఆదాయం చాలా తక్కువ అని పేర్కొన్నాడు. పైగా తనపై

ఆధారపడిన తల్లిదండ్రులు చూసుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నాడు. తన భార్య ట్యూషన్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, జీతం ద్వారా నెలకు రూ.25,000కు పైగా సంపాదిస్తున్నందున, తాను అదనపు భరణం చెల్లించాల్సిన అవసరం ఏమిటని భర్త వాదించాడు. తాను నెలకు రూ.57,000 మాత్రమే సంపాదిస్తున్నానని, అందులో రూ.54,000 ఖర్చులు ఉంటాయని చెప్పాడు. ఈ పరిస్థితుల్లో భార్యకు రూ.15,000 చెల్లించడం సాధ్యంకాదని పేర్కొన్నాడు. కనుక ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని, కుటుంబ కోర్టు ఉత్తర్వును రద్దు చేయాలని కోరాడు.

అయితే తన భర్తకు వచ్చే వాస్తవిక ఆదాయాన్ని అతను దాచిపెట్టినట్లు భార్య కోర్టుకు తెలిపారు. తన భర్త ఒక ప్రముఖ రిటైల్ కంపెనీలో సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్?గా పని చేస్తూ నెలకు లక్షకు పైగా సంపాదిస్తున్నాడని ఆమె పేర్కొన్నారు. అతని పేస్లిప్?లు, ఇతర ఆధారాలను ఆమె కోర్టుకు సమర్పించారు. అంతే కాకుండా అతని తండ్రికి నెలకు రూ.28,000 పెన్షన్ వస్తోందని తెలిపారు. అలాగే, తనకు ఉద్యోగం ఉన్నప్పటికీ ప్రతిరోజూ ఎక్కువ దూరం ప్రయాణించాల్సి రావడం వల్ల తన ఆదాయం సరిపోవడం లేదని కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో భార్య వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఆమెకు ఫిక్స్‌డ్ డిపాజిట్ ద్వారా వచ్చే వడ్డీ ఆదాయం ఎంతో తక్కువగా ఉందని, ట్యూషన్ ఆదాయం శాశ్వతమైనది కాదని కోర్టు వ్యాఖ్యానించింది. 'భార్యకు ఆదాయం ఉన్నప్పటికీ, ఆమె తన వైవాహిక జీవితంలో అనుభవించిన జీవన ప్రమాణాన్ని కోల్పోకూడదు. భర్త నుంచి అదే స్థాయిలో మద్దతు లభించాల్సిందే' అని జస్టిస్ దేశ్‌పాండే తన తీర్పులో స్పష్టం చేశారు.

# స్నేహితులతో శృంగారానికి బలవంతపెట్టిన భర్త

## బెయిల్ నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు

## ఇది గృహహింసను మించిన నేరమని వ్యాఖ్య




కట్టుకున్న భార్యను శృంగార వస్తువుగా భావించి, అమెను ఇతరులతో పంచుకోవాలనుకున్న భర్తకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. ఆమెను పలు చిత్రహింసలు పెట్టి, ఇతరులతో శృంగారానికి బలవంతపెట్టిన భర్త

జైలు నుంచి బయటకు రావడానికి అనర్హుడని ప్రకటించింది. ఇది సాధారణ గృహ హింస కేసు కాదని, నిందితుడు తన భార్యతో చాలా క్రూరంగా ప్రవర్తించాడని పేర్కొంది. నిందితుడిపై అత్యాచారం, సామూహిక అత్యాచారం, వేధింపులు, క్రూరత్వం మొదలైన కేసులు ఉన్నాయి. గృహ హింస కేసులో ప్రస్తుతం జైలులో ఉన్న నిందితుడు పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ కేసు వివరాల ప్రకారం.. బాధిత మహిళ తన భర్త చేతిలో దారుణ హింసలకు గురైంది. మరిది లైంగికంగా వేధిస్తున్నాడని చెప్పినా ఆ భర్త పట్టించుకోలేదు. అలా ఫిర్యాదు చేసినందుకు భార్య చేతులను బ్లేడ్‌తో కోశాడు. గాయపడిన చేతులతోనే వంట చేయించేవాడు. భార్యను హోటల్‌కు తీసుకెళ్లి స్నేహితులతో శృంగారం చేయాల్సిందిగా బలవంతం చేశాడు. అక్కడి నుంచి తప్పించుకున్న మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ ఫొటోలతో ఓ ఇన్‌స్టాగ్రామ్ ఐడీ క్రియేట్ చేసి ఆన్‌లైన్ ఆఫర్ ప్రకటించాడు. డబ్బులిచ్చి తన భార్యతో ఎవరైనా శృంగారంలో పాల్గొనవచ్చని ప్రకటించాడు. భర్త హింసలపై భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. మెజిస్ట్రేట్ ముందు తన వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. తాజాగా నిందితుడు బెయిల్ పిటిషన్ పెట్టుకోగా అతడి వేధింపులను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి బెయిల్ మంజూరుకు నిరాకరించారు.

# కీచక టీచర్‌కు 17 ఏళ్ల జైలు శిక్ష

### పోక్సో కేసులో పెద్దపల్లి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తీర్పు

### పదో తరగతి చదివే సమయంలో విద్యార్థినిపై అత్యాచారం

### ఆమెకు వివాహమైన తర్వాత కూడా ఆగని వేధింపులు

### వీడియోలు యువతి భర్తకు పంపడంతో విడాకులు

పదో తరగతి విద్యార్థినిని లోబర్చుకుని శారీరక వాంఛ తీర్చుకోవడమే కాక.. తన దుశ్చర్యను వీడియోలు తీసి వాటితో ఆమెను ఏళ్ల తరబడి వేధించి..ఆమె వివాహ జీవితం ముక్కలవ్వడానికి కారణమైన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడికి న్యాయస్థానం కఠిన శిక్ష

విధించింది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఒక గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన సాతూరి మధుకర్ (52)కు పోక్సో కేసులో న్యాయస్థానం 17 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. దాంతో పాటు రూ.1.50 లక్షల జరిమానా విధిస్తూ పెద్దపల్లి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు స్పెషల్ జడ్జి సునీత తీర్పునిచ్చారు. 2017 నాటి ఈ కేసుకు సంబంధించిన వివరాలను ప్రస్తుత ఎస్సై వెంకటేశ్ వివరించారు. జిల్లాలోని ఓ ప్రభుత్వ



పాఠశాలలో 2013లో పదో తరగతి చదువుతున్న బాలికతో అదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేసిన హన్మకొండకు చెందిన మధుకర్ అసభ్యంగా ప్రవర్తించేవాడు. రాత్రి వేళ బాలికను పాఠశాలకు పిలిపించుకుని ఆమెను లోబర్చుకుని పలుమార్లు లైంగిక దాడి చేశాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే మీ తల్లిదండ్రులను చంపేస్తానని బాధితురాలిని బెదిరించేవాడు. అనంతరం బాధిత యువతి డిగ్రీ చదువుతున్న సమయంలో.. హన్మకొండలోని తన స్నేహితుడి గదికి పిలిపించుకొని శారీరకంగా వాడుకున్నాడు. ఆ సమయంలో వీడియోలు తీసిన మధుకర్.. తాను పిలిచినప్పుడల్లా రావాలని ఆమెను బెదిరించాడు. అయితే, 2017లో ఆ యువతి మరో యువకుడిని పెళ్లి చేసుకున్నా సరే.. మధుకర్ వేధింపులు ఆపలేదు. తనకు వివాహమైందని, వదిలేయమని కోరినా కనికరించలేదు. తన మాట వినడం లేదని యువతి భర్త ఫోన్‌కు అసభ్యకర వీడియోలు పంపాడు. వాటిని చూసిన భర్త.. ఆమెకు విడాకులు ఇచ్చాడు. దీంతో మధుకర్ వేధింపులతో విసిగిపోయిన బాధితురాలు.. కాల్వశ్రీరాంపూర్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై షేక్‌జానీపాషా కేసు నమోదు చేశారు. అప్పటి ఏసీపీ సింధూశర్మ విచారణ చేసి నేరస్తుడు సాతూరి మ?ధుకర్‌ను రిమాండ్‌కు తరలించారు. నేరం నిరూపితం అవ్వడంతో పెద్దపల్లి కోర్టు మధుకర్‌కు శిక్ష విధించింది.

# కాళ్ల పారాణి ఆరకముందే

# భర్తలను హతమారుస్తున్న భార్యలు

ప్రియుడి వలలో పడి హత్యలకు ప్రణాళికలు

మేఘాలయలో హనీమూన్‌కు తీసుకెళ్లి భర్తను కడతేర్చిన భార్య

తెలంగాణలో పెళ్లయిన నెలకే భర్తను హత్య చేయించిన వైనం

పెళ్లికి ముందే హత్యకు ప్లాన్ వేస్తున్న కిరాతక భార్యలు

అదే బాటలో ఘాతుకాలకు పాల్పడుతున్న పిల్లలున్న తల్లులు

దేశవ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్న భర్తల హత్యలు

*భారత సంస్కృతికి మూలం పటిష్టమైన వివాహ వ్యవస్థ. ప్రపంచంలో ఎక్కడా లేని రీతిలో వివాహ బంధానికి మన దేశంలో విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. భారత్‌లో ఇటీవలి కాలంలో జరిగిన ఘోరాలు విలువైన వివాహ వ్యవస్థకు మచ్చ తెచ్చే రీతిలో ఉన్నాయి. కాళ్ల పారాణి ఆరక ముందే, వివాహ వేడుక కళ్లముందు కదులుతుండగానే భర్తలను భార్యలు హతమార్చేస్తున్నారు. ప్రియుడితో కలిసి భర్తలను హతమార్చే దారుణానికి ఒడిగడుతున్నారు. మేఘాలయలో హనీమూన్‌కు వెళ్లి పథకం ప్రకారం భర్తను హత్య చేయించిన భార్య ఉదంతం దేశవ్యాప్త సంచలనానికి దారితీసింది. అదే బాటలో తెలంగాణలోని గద్వాలకు చెందిన నవ వధువు తన భర్తను అతి దారుణంగా హత్య చేయించింది. పెళ్లయిన కొద్ది రోజులకే ఈ ఘటనలు చోటుచేసుకోవడం యావత్ దేశాన్ని విస్మయానికి గురిచేసింది. అంతేకాదు పిల్లలున్న తల్లులు, వయోభేదం లెక్క చేయని ప్రేమికులు కూడా ప్రియురాలి భర్తను హత్య చేయడం ఒక్కటే మార్గమనుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు ఆందోళనకర స్థాయిలో జరగడం వివాహ వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపే ప్రమాదం ఉంది. మరోపక్క అక్రమ బంధం కలిగిన భార్యలను ప్రియుడికిచ్చి పెళ్లి చేసిన ఘటనలూ పెరగడం వివాహ వ్యవస్థలో సరికొత్త ట్రెండ్.*

# భర్త హత్యకు పక్కా ప్లాన్

## మేఘాలయ హనీమూన్ ఘటనలో షాకింగ్ నిజాలు!
## ఇండోర్ వాసి రాజా రఘువంశీ దారుణ హత్య
## కిరాయి హంతకులతో భార్య చంపించిందని పోలీసుల వెల్లడి
## భర్త హత్య కేసులో సోనమ్ సహా మొత్తం నలుగురి అరెస్ట్
## ఉత్తరప్రదేశ్‌లో పోలీసులకు లొంగిపోయిన సోనమ్
## కేవలం 7 రోజుల్లోనే కేసును ఛేదించిన మేఘాలయ పోలీసులు



హత్యకు ముందు భర్తతో.. అరెస్టయిన తర్వాత..

హనీమూన్‌కు వెళ్లిన ఓ నవ దంపతుల పర్యటన అత్యంత దారుణంగా ముగిసింది. భర్తను అత్యంత కిరాతకంగా హత్య చేయించిన కేసులో భార్యే ప్రధాన సూత్రధారి అని తేలడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. మేఘాలయలో జరిగిన ఈ షాకింగ్ ఘటనలో మృతుడి భార్యతో సహా మొత్తం నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుడికి అత్యంత సన్నిహితులే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వివరాల్లోకి వెళితే... మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన సోనమ్ - రఘువంశీ వివాహం మే 10న జరిగింది. హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లారు. మే 23న వీరిద్దరూ అదృశ్యమయ్యారు. అంతకుముందు షిల్లాంగ్‌లోని ఓ హోటల్ బయట, ఆ తర్వాత నాంగ్రియాట్ గ్రామంలో మరో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులతో కలిసి కనిపించినట్లు స్థానికులు తెలిపారు. జూన్ 2న తూర్పు ఖాసీ హిల్స్ జిల్లా పరిధిలోని సోహ్రా ప్రాంతంలో ఒక జలపాతం సమీపంలోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఫోరెన్సిక్ నివేదికల ఆధారంగా ఆయనను కత్తితో దారుణంగా పొడిచి చంపినట్లు నిర్ధారణ అయింది.

సంఘటనా స్థలం నుంచి పలు విలువైన వస్తువులు కూడా మాయమైనట్లు తేలింది. రఘువంశీని పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని అతడి భార్య సోనమ్ .. ఇంతటి దారుణానికి ఒడిగట్టింది. 20 లక్షల రూపాయల సుపారీ ఇచ్చి మరీ భర్త హత్యకు పక్కా స్కెచ్ వేసింది. తన ప్రియుడు రాజ్ కుశ్వాహాతో కలిసి భర్త రఘువంశీని హత్య చేయించింది. రాజ్ కుశ్వాహా మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి రఘువంశీని హత్య చేశారు. ప్రస్తుతం నిందితులు ఏడు రోజుల ట్రాన్సిట్ రిమాండ్‌లో ఉన్నారు. ఇక పోలీసుల విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. రాజా రఘువంశీని హత్య చేసినట్లు అంగీకరించిన నలుగురు నిందితులు విచారణలో సంచలన విషయాలు వెల్లడించారని ఏసీపీ పూనమ్ చంద్ యాదవ్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. నలుగురు నిందితులు రాజా రఘువంశీని హత్య చేసినట్లు అంగీకరించారు. అంతేకాక భర్తను హత్య చేసే సమయంలో పూనమ్ సంఘటనా స్థలంలోనే ఉందని.. దగ్గరుండి మరీ భర్త హత్యను కళ్లారా చూసిందని నిందితులు వెల్లడించారు. ఈ నలుగురిలో ముందుగా విశాల్ అలియాస్ విక్కీ ఠాకూర్ అనే అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత మిగతా వారిని అరెస్ట్ చేశారు. ఇక విచారణలో నిందితులు రఘువంశీని తాము ఎలా హత్య చేశారో వివరించారని పోలీసులు తెలిపారు. క్రైం బ్రాంచ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రఘువంశీ హత్యకు ప్లాన్ చేసిన తర్వాత నిందితులైన విశాల్, ఆకాశ్, ఆనంద్.. ముగ్గురు ట్రైన్‌లో ఇండోర్ విడిచి వెళ్లారు. మేఘాలయా చేరుకోవడానికి వారు అనేక రైళ్లు మారారు. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడు, సోనమ్ లవర్‌గా భావిస్తోన్న రాజ్ కుశ్వాహా మాత్రం ఇండోర్‌నే ఉండి.. మిగతా ముగ్గురికి ఆర్థిక సాయం చేస్తూ వచ్చాడు. ఒక్కొక్కరికి ప్రయాణ ఖర్చుల కోసం రాజ్ కుశ్వా 40-50 వేల రూపాయలు ఇచ్చాడు. ఇక రాజా రఘువంశీని హత్య చేసిన ప్రాంతానికి సోనమ్ కూడా వచ్చిందని.. దగ్గరుండి మరీ భర్త హత్యను చూసిందని నిందితులు తెలిపారు.  ఇక కేసు విషయానికి వస్తే.. మే 10న సోనమ్, రాజా రఘువంశీల వివాహం అయ్యింది. ఆ తర్వాత కొన్ని రోజులకే వారు హనీమూన్ కోసం మేఘాలయా వచ్చారు. మే 21న కొత్త దంపతులిద్దరూ ఓ స్కూటర్ అద్దెకు తీసుకుని.. సోహ్రా ప్రాంతానికి వెళ్లారు. ఆ మరుసటి రోజు నుంచి వారు కనిపించకుండా పోయారు. మేఘాలయా పోలీసులు వీరి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. జూన్ 2న చిరపుంజీకి సమీపంలోని ఓ లోయలో రాజా రఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అతడి తలపై పదునైన కత్తితో నరికిన గాయాలు కనిపించాయి. సోనమ్ ఆచూకీ లభ్యం కాలేదు. వారం రోజుల తర్వాత జూన్ 9న సోనమ్ ఉత్తర ప్రదేశ్, ఘజియాపూర జిల్లాలోని ఓ ధాబా వద్ద కనిపించడంతో కేసు కొత్త మలుపు తిరిగింది.

# పెళ్లికి ముందే మర్డర్ ప్లాన్?!

పెళ్లికి ముందే రాజా రఘువంశీని హత్య చేయించడానికి సోనమ్ ప్లాన్ చేసింది. ఇందుకోసం ఈశాన్య రాష్ట్రాల్లోని దట్టమైన అడవుల్లో ఎవరూ ఉండరు కాబట్టి, అతనిని అక్కడ హత్య చేయవచ్చని సోనమ్, ఆమె ప్రియుడు రాజ్ కుశ్వాహా ప్లాన్ చేసుకున్నారు. ముందు ఇచ్చిన మాట ప్రకారం, రాజా రఘువంశీ హనీమూన్ కోసం గువాహటి సహా పక్కనే ఉన్న మేఘాలయకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నారు. మే 20న అసోంలోని గువాహటి మీదుగా మేఘాలయ చేరుకున్నారు. మే 23న తూర్పు ఖాసీహిల్స్ జిల్లాలోని సోహ్రా, నోంగ్రియాట్ గ్రామంలోని హోమ్‌స్టే నుంచి బయటకు వచ్చిన కొన్ని గంటల తరువాత వారిద్దరూ కనిపించకుండా పోయారు. అయితే జూన్ 2న వీసావ్‌డాంగ్ జలపాతం సమీపంలోని ఓ లోయలో రాజా మృతదేహం కనిపించింది. కానీ సోనమ్ ఆచూకీ లభించలేదు. ఆమె కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే అనూహ్యంగా జూన్ 9 తెల్లవారుజామున సోనమ్ ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో పోలీసులకు లొంగిపోయింది. అంటే నేరం జరిగిన ప్రదేశం నుంచి దాదాపు 1200 కి.మీ దూరంలోని ఘాజీపూర్‌లో సోనమ్ ప్రత్యక్షమైంది. ఈ లోపు మేఘాలయ పోలీసులు రాజా రఘువంశీని చంపిన ముగ్గురు కాంట్రాక్ట్ కిల్లర్స్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారు సోనమ్ స్వయంగా తమను హత్య కోసం పురమాయించిందని చెప్పారు.

'సోనమ్ తన భర్తను నోంగ్రియాట్‌లోని దట్టమైన అడవుల్లోకి తీసుకెళ్లమని బలవంతం చేసింది. అక్కడ ప్రజలు ఉండరు కాబట్టి, తన భర్త అయిన రాజా రఘువంశీని మాతో (కిరాయి హంతకులతో) హత్య చేయించాలని భావించింది. మేము మే 21నే అక్కడకు చేరుకున్నాం. కానీ మే 22, 23 తేదీల్లో అక్కడ ట్రెక్కింగ్ చేస్తున్న జనం చాలా మంది ఉన్నారు. కనుక అతనిని హత్య చేయలేకపోయాం. చివరికి సోనమ్ రాజాని వీసావ్‌డాంగ్ జలపాతం దగ్గరకు తెచ్చింది. దీనితో అతనిని చంపేసి లోయలో పడేశాం. హత్య చేస్తున్నప్పుడు సోనమ్ అక్కడే ఉంది' అని ఆ నిందితులు తెలిపారు. మరోవైపు సోనమ్ ఈ హత్య జరిగిన రోజంతా తన ప్రియుడైన రాజ్ కుశ్వాహాతో సంప్రదింపులు చేస్తూనే ఉంది. రాజ్ కుశ్వాహా కూడా హంతకులతో మాట్లాడుతూ ఉన్నాడు. హత్య జరిగిన తరువాత సోనమ్ ట్యాక్సీ తీసుకొని మావ్‌డోక్ నుంచి షిల్లాంగ్‌కు వెళ్లింది. తనను ఎవరూ గుర్తించకుండా ఉండేందుకు టూరిస్ట్ క్యాబ్‌ను అద్దెకు తీసుకుంది. చివరికి ఆమె యూపీకి చేరుకుంది. 'రాజా రఘువంశీ-సోనమ్ దంపతులు ఉన్న హోటల్ రూమ్‌లో పోలీసులు సోదా చేస్తుండగా అక్కడ సూట్‌కేస్ దొరికింది. అందులో మంగళసూత్రం, ఒక ఉంగరం

ఉన్నాయి. అయితే కొత్తగా పెళ్లి అయిన మహిళ రూమ్‌లోనే తాళిని, సూట్‌కేస్‌లో ఉంగరాన్ని పెట్టి వెళ్లడం మాకు కొత్త అనుమానాలను కలిగించింది. ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన వారు దానిని దాదాపుగా తీయరు. ఈ కోణంలోనే దర్యాప్తును మమ్మర్మం చేశారు. అప్పుడే నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా నేరాన్ని అంగీకరించారు. ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా సమక్షంలో సోనమ్‌ను ప్రశ్నించగా, తన భర్త హత్యకు చేసిన కుట్రలో తన ప్రమేయం ఉన్నట్లు ఆమె అంగీకరించిందని పోలీసులు తెలిపారు.' అని డీజీపీ వెల్లడించారు.

వారం రోజుల క్రితం పెళ్లి చేసుకున్న భర్తను చంపేసిన తర్వాత తాను కూడా చనిపోయినట్లు నమ్మించేందుకు సోనమ్ అండ్ గ్యాంగ్ ప్రయత్నించింది. ఈ మేరకు మేఘాలయ పోలీసు విచారణలో వెల్లడయింది. భర్త రఘువంశీని హత్య చేసిన తర్వాత తాను కూడా చనిపోయినట్లు నమ్మించేందుకు మరో మహిళను హత్య చేసి ఆమెకు తన దుస్తులు వేసి మృతదేహాన్ని తగలపెట్టాలని భావించారు. తాను చనిపోయినట్లు... సోనమ్ తర్వాత నదిలో కొట్టుకుపోయినట్లు నమ్మించే ప్రయత్నం కూడా చేయాలని ప్లాన్ వేశారు. కానీ అందరినీ నమ్మించాలనుకున్న సోనమ్ గ్యాంగ్‌కు అక్కడ అధిక సంఖ్యలో ఉన్న టూరిస్టులు అడ్డుగా నిలిచారు. దీంతో ఈ రెండు ప్లాన్‌లు వాయిదా వేసుకుని సోనమ్ ఉత్తర్‌ప్రదేశ్‌కు వెళ్లిపోయినట్లు మేఘాలయ పోలీసుల విచారణలో వెల్లడయింది.

### తెలంగాణలో మరో 'సోనమ్'

# భర్త ఉసురు తీసిన నవవధువు

### పెళ్లికి ముందే వివాహితుడితో అక్రమ బంధం

### ప్రణాళిక ప్రకారమే భర్త తేజేశ్వర్ దారుణ హత్య

తెలంగాణలోని జోగులాంబ గద్వాలకు చెందిన తేజేశ్వర్ (33) హత్య సంచలనం రేపుతోంది. ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ మర్డర్ కేసు తరహాలోనే ఈ హత్య జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే, గద్వాలకు చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి గంటా జయరాం, శకుంతల అనే దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు (కవలలు) కుమారులున్నారు. చిన్న కుమారుడు గంటా తేజేశ్వర్ ప్రైవేటు సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. బ్యూటీషియన్‌గా పని చేసే ఏపీలోని కర్నూలు జిల్లా

కల్లూరుకు చెందిన ఐశ్వర్య అలియాస్ సహస్ర అనే యువతితో తేజేశ్వర్‌కు పెళ్లి నిశ్చయమైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13న గద్వాలలో పెళ్లికి పూర్తిగా ఏర్పాట్లు చేయగా, అప్పటికే స్థానికుడైన ఓ బ్యాంకు ఉద్యోగి, వివాహితుడైన తిరుమలరావుతో ప్రేమాయణం సాగిస్తున్న ఐశ్వర్య అకస్మాత్తుగా పెళ్లి రద్దు చేయించి, ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. అప్పటికే



తేజేశ్వర్ ఆమెతో ప్రేమలో పడ్డాడు. సడెన్‌గా మ్యారేజ్ క్యాన్సిల్ కావడంతో మనోవేదనకు గురయ్యాడు. అప్పటి నుంచి ముభావంగానే ఉంటున్నాడు. అనూహ్యంగా మే నెలలో తేజేశ్వర్‌కు ఐశ్వర్య నుంచి ఫోన్ వచ్చింది. తన తల్లి కట్నం ఇచ్చుకోలేదని, కట్నం ఇచ్చేందుకు ఆమె పడుతున్న ఇబ్బందులు చూడలేకే తాను ఇంట్లో నుంచి వెళ్లిపోయాయని అతడిని నమ్మించింది. ఆమె చెప్పిన మాటలను పూర్తిగా నమ్మిన తేజేశ్వర్, తన తల్లిదండ్రులు వద్దని చెప్పినా, కట్నకానుకలు ఏమీ తీసుకోకుండా మే 18న గద్వాల జిల్లాలోని బీచ్‌పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆమె మెడలో మూడు ముళ్లు వేశాడు. బంధువుల సూచన మేరకు తేజేశ్వర్ తల్లిదండ్రులు కూడా పెళ్లికి హాజరై వధూవరులిద్దరినీ ఇంట్లోకి అనుమతించారు. కాగా, జూన్ 17న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన తేజేశ్వర్ ఉన్నట్టుండి కనిపించకుండా పోయాడు. దీంతో ఎంత వెతికినా అతని జాడ తెలియకపోవటంతో 18న గద్వాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరా ఫుటేజీ, టెక్నాలజీ ఆధారంగా దర్యాప్తు కొనసాగించగా, కొందరు వ్యక్తులు అతన్ని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఏపీలోని ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్‌ప్లాజా దాటి వెళ్లిన ఆ కారు, తిరిగి కర్నూలు వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. దీన్ని ఆధారంగా చేసుకుని నంద్యాల జిల్లా పోలీసులకు సమాచారం ఇవ్వగా, పాణ్యం పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో 21వ తేదీ రాత్రి నంద్యాల జిల్లా పాణ్యం పరిధిలోని పిన్నాపురం పరిధిలో గాలేరు-నగరి కాల్వలో తేజేశ్వర్ మృతదేహం లభించింది. దీంతో స్థానిక పోలీసులు గద్వాల ఠాణాకు సమాచారమిచ్చారు. హత్య చేసి చంపేసినట్లు

పోలీసులు నిర్ధారించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు పోస్టుమార్టం చేయించారు. కుమారుడు తేజేశ్వర్ మృతిపై కుటుంబ సభ్యులు భార్య ఐశ్వర్య పైనే అనుమానం వ్యక్తం చేశారు. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే కర్నూలులోని ఎస్‌బీఐ సర్కిల్ వద్ద ఉండే ఓ బ్యాంకు హౌసింగ్ మేనేజర్ తిరుమలరావుతో కలిసి ఐశ్వర్య ఈ హత్య చేయించి ఉంటుందన్న వారి ఆరోపణల మేరకు పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. తేజేశ్వర్ భార్య ఐశ్వర్య మార్చి నుంచి జూన్ వరకూ సుమారు రెండువేల పైచిలుకు బ్యాంకు మేనేజర్‌తో గంటల తరబడి ఫోన్‌లో మాట్లాడినట్లుగా కాల్ రికార్డులను బట్టి తేలిందని పోలీసులు తెలిపారు. బ్యాంకు మేనేజర్‌కు అప్పటికే పెళ్లైంది. కానీ తేజేశ్వర్‌తో నిశ్చితార్థం జరిగిన తర్వాత బ్యాంకు ఉద్యోగినే పెళ్లి చేసుకోవాలని ఐశ్వర్య భావించింది. అందుకే ఫిబ్రవరిలో తేజేశ్వర్‌తో పెళ్లి జరగాల్సిన సమయంలో కనిపించకుండా పోయి పెళ్లి రద్దుకు కారణమైంది. బ్యాంకు మేనేజర్‌తో పెళ్లి కుదరకపోవడంతో తిరిగి మళ్లీ తేజేశ్వర్ వద్దకు వచ్చి ఏవేవో కారణాలు చెప్పి, తేజేశ్వర్‌ను ఒప్పించి వివాహం చేసుకుంది. అయినా కూడా బ్యాంకు మేనేజర్‌కు ఐశ్వర్యకు మధ్య వివాహేతర సంబంధం అలాగే కొనసాగింది.

అయితే తేజేశ్వర్‌తో ఐశ్వర్యకు పెళ్లి నిశ్చయం కాగానే, బ్యాంకు మేనేజర్ తిరుమలరావు ఆమెను తన ఇంటికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో అతని కుటుంబంలో ఘర్షణలు తలెత్తడంతో ఐశ్వర్యకు అక్కడ ఉండటం వీలుకాలేదు. దీంతో తిరిగి తేజేశ్వర్‌నే పెళ్లి చేసుకోవడానికి ప్లాన్ ప్రకారమే నిర్ణయించుకుంది. తర్వాత కర్నూలులోనే కాపురం పెడితే ప్రియుడు తిరుమలరావును ఎప్పటిలా కలుసుకోవచ్చని కుట్ర పన్నింది. అయితే తేజేశ్వర్ గద్వాలలోనే కాపురం పెట్టడంతో ప్రియుడిని కలుసుకోవడం వీలు కాలేదు. దీంతో తేజేశ్వర్‌ను హతమార్చేందుకు ఐశ్వర్య, తిరుమలరావులు కర్నూలుకు చెందిన ఓ సుపారీ గ్యాంగ్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఆ గ్యాంగ్ ముందస్తు ప్రణాళిక ప్రకారం తమ భూమి సర్వే చేయాల్సి ఉందని ఈ నెల 17న తేజేశ్వర్‌ను సంప్రదించారు. నమ్మిన తేజేశ్వర్ వారితో కారులో వెళ్లారు. తొలుత ఇటిక్యాల మండలం మొగలిరావు చెరువు వైపు, తర్వాత గద్వాల మండలం వీరాపురం కారులో అతన్ని తీసుకెళ్లారు. అక్కడే కృష్ణస్వామి ఆలయం సమీపంలో కారులోనే మారణాయుధాలతో అతి కిరాతంగా చంపినట్లు సమాచారం. అక్కడి నుంచి ఎర్రవెల్లి మీదుగా గుర్రంగడ్డ వద్ద నేషనల్ హైవేలో యూటర్న్ తీసుకుని కృష్ణానదిలో హత్య చేసిన ఆయుధాలను, తేజేశ్వర్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌లను పడేశారు. అనంతరం అలంపూర్ మండలం బైరాపురం దారి గుండా పంచలింగాలకు చేరుకున్నట్లు పోలీసులకు తెలిపారు.

# వివాహేతర బంధం..
# భర్తను కడతేర్చిన భార్య

## ప్రియుడితో హత్య చేయించిన భార్య

## అనంతపురంలో మరో దారుణం

సంచలనం రేపిన తెలంగాణలోని గద్వాలకు చెందిన ప్రైవేటు సర్వేయర్ తేజేశ్వర్ హత్య ఘటన మరువకముందే.. తాజాగా అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన మరో దారుణం కలకలం రేపింది. వివాహ బంధాన్ని తృణప్రాయంగా తీసుకుని.. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని తాళి కట్టిన భర్తనే ప్రియుడితో కలిసి హత్య చేయించిందో ఇల్లాలు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలోని సదాశివ కాలనీకి చెందిన నరసాపురం సురేష్ బాబు(43) అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య అనిత, ఇంటర్ చదివిన కొడుకు ఉన్నారు. కుమార్తె ఏడాదిన్నర క్రితం చనిపోయింది. అనిత నగరంలోని ఫస్ట్ రోడ్డులో ఉన్న ఒక హోటల్‌లో పనిచేసేది. ఆమెకు రెండు నెలల క్రితం ఆత్మకూరు మండలం గొరదిండ్లకు చెందిన, అవివాహితుడైన పండ్ల వ్యాపారి బాబా ఫక్రుద్దీన్‌తో పరిచయమైంది. ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. వీరి బంధంపై అనిత భర్తకు అనుమానం వచ్చింది. దీంతో ఆమెను నిలదీసేవాడు. ఈ విషయం ఆమె తన ప్రియుడితో చెప్పింది.

ఆపై తమ అక్రమ బంధానికి అడ్డుగా ఉన్నాడని, సురేష్‌ను కడతేర్చాలని ఇద్దరూ కుట్రపన్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను రాత్రి మూసేసిన తర్వాత తన భర్త టూ వీలర్‌పై ఇంటికి వస్తాడని, ఆ మార్గంలో చంపేయాలని అనిత తన ప్రియుడికి సూచించింది. ఎప్పటిలాగే రాత్రి 11 గంటల సమయంలో బైక్‌పై ఇంటికి వస్తున్న సురేష్‌పై అక్కంపల్లి-రాచానపల్లి మధ్యలో నల్లలమ్మ గుడి వద్ద బాబా ఫక్రుద్దీన్ దాడి చేశాడు. ఖాళీ సీసాతో కొట్టడంతో సురేష్ బైక్‌పై నుంచి కింద పడ్డాడు. ఆ వెంటనే ఫక్రుద్దీన్ తన వెంట తెచ్చుకున్న స్క్రూడ్రైవర్‌తో సురేష్‌ను పొడిచాడు. తర్వాత బండ రాయితో మోది చంపేసి పరారయ్యాడు. హత్య విషయం దావానలంలా వ్యాపించడంతో డీఎస్పీ వెంకటేశులు సిబ్బందితో ఘటనా స్థలికి వెళ్లి, దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు కుట్ర చేసింది భార్య అనిత కాగా, హత్య చేసింది ఆమె ప్రియుడు ఫక్రుద్దీన్ అని ఆరు గంటల వ్యవధిలోనే గుర్తించి ఇద్దరినీ అరెస్టు చేశారు.

# లవర్‌తో కలిసి
# భర్తను హత్య చేసిన భార్య

## ఉత్తరప్రదేశ్‌లో మరో దారుణం

ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లా నాగ్లా హిమాచల్ గ్రామంలో లలిత అనే మహిళ తన లవర్ నీరేశ్‌తో కలిసి భర్త రుషి కుమార్‌ను హత్య చేయించింది. పోలీసుల కథనం ప్రకారం, నాగ్లా హిమాచల్ గ్రామానికి చెందిన రుషి కుమార్ వయసు 30 ఏళ్లు. అతడొక ట్రక్ డ్రైవర్. రెండేళ్ల క్రితమే రిషికి లలితతో పెళ్లి జరిగింది. లలిత తరచుగా తన మేనత్త ఇంటికి వెళ్తూ ఉండేది. స్వయానా రుషి బాబాయి సౌదాన్ సింగ్‌తోనే లలిత మేనత్తకు పెళ్లయింది. సౌదాన్ సింగ్ కుమారుడే నీరేశ్. రుషికి నీరేశ్ బాబాయి కొడుకు అవుతాడు. మేనత్త ఇంటికి రాకపోకలు సాగించే క్రమంలోనే నీరేశ్‌కు లలిత దగ్గరైంది. రుషి డ్రైవింగ్ పనిపై ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలకు చాలా రోజుల పాటు వెళ్లిపోయేవాడు. ఈ వ్యవధిని ఆసరాగా చేసుకొని నీరేశ్, లలితల వివాహేతర సంబంధం మొదలైంది. రుషిని దారి నుంచి తప్పిస్తే తామిద్దరం హ్యాపీగా కలిసి బతకొచ్చని చాలాసార్లు నీరేశ్‌తో లలిత చెప్పింది. అందుకు నీరేశ్ కూడా ఒప్పుకున్నాడు. నీరేశ్ సోదరుడు బబ్లూ పెళ్లిని జూన్ 17న ఫిక్స్ చేశారు. ఈ పెళ్లి కోసం పది రోజులు ముందే బాబాయి సౌదాన్ సింగ్ ఉండే గ్రామానికి రుషి, లలిత దంపతులు చేరుకున్నారు. జూన్ 17న బబ్లూ పెళ్లి జరిగిన రోజు రాత్రి రుషి, లలితల అక్రమ సంబంధంపై తీవ్ర వాగ్వాదం, గొడవ జరిగింది. కోపంతో ఊగిపోయిన లలిత వెంటనే తన ప్రేమికుడు నీరేశ్ ఇంటికి చేరుకొని ఈరోజే అవకాశం వచ్చింది రుషిని చంపేయాలని కోరింది. దీంతో రుషిని ఎలాగైనా చంపేస్తానని లలితకు నీరేశ్ మాట ఇచ్చాడు. మద్యం తాగుదామని పిలిచి అర్ధరాత్రి ఒంటిగంటకు తనతో తెచ్చుకున్న పిస్టల్‌తో నీరేశ్ రుషిని కాల్చడంతో అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు లలిత యత్నించడంతో అనుమానం కలిగింది. లలితను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, ఆమె లవర్ నీరేశ్ హంతకుడు అని తేలింది. వివాహేతర సంబంధం వల్లే నీరేశ్‌తో భర్తను లలిత హత్య చేయించిందని రూరల్ ఎస్పీ అమృత్ జైన్ వెల్లడించారు. ఈ హత్య కోసం ఉపయోగించిన పిస్టల్ (315 బోర్), ఒక లైవ్ కార్ట్రిడ్జ్, ఒక ఖాళీ కార్ట్రిడ్జ్‌ను నీరేశ్ ఇంట్లో నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రియుడ్ని వివాహమాడేందుకు పిల్లలకు విషమిచ్చి చంపిన కసాయి తల్లి

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో హృదయ విదారక ఘటన వెలుగుచూసింది. ఓ మహిళ తన ఇద్దరు అమాయక పిల్లలను దారుణంగా హత్య చేసింది. ప్రియుడిని వివాహం చేసుకునేందుకు పిల్లలకు రసగుల్లాలో విషం కలిపి ఇచ్చి కడతేర్చింది. ఇప్పుడు కటాకటాలపాలైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 19న మధ్యాహ్నం థానా భోపా ప్రాంతంలోని రుద్కలి గ్రామంలో ఇద్దరు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మరణించినట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, 5 ఏళ్ల అర్హాన్- ఏడాది వయసు ఇనాయ మృతి చెందారని గుర్తించారు. పిల్లల తల్లి ముస్కాన్ ఇంట్లోనే ఉండగా, తండ్రి వసీం కూలీ పని కోసం చండీగఢ్‌కు వెళ్లాడు. పోలీసులు ఇద్దరి చిన్నారుల మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం కోసం పంపారు. ఆ సమయంలో ఉదయం అల్పాహారం కోసం పిల్లలకు టీ, బిస్కెట్లు ఇచ్చినట్లు ముస్కాన్ పోలీసులకు చెప్పింది. కానీ ఆమె మాటలు అనుమానాస్పదంగా అనిపించాయి.

పిల్లల మృతదేహాల్లో విషం ఉన్నట్లు పోస్ట్‌మార్టం నివేదికలో వెల్లడైన తర్వాత, ముస్కాన్‌ను పోలీసులు కఠినంగా విచారించారు. అప్పుడు ముస్కాన్ తన నేరాన్ని అంగీకరించి, జునైద్‌తో తనకు వివాహేతర సంబంధం ఉందని చెప్పింది. పిల్లలను వదిలించుకోవడానికి ఆమె తన ప్రేమికుడు జునైద్‌తో కుట్ర పన్నింది. ఆ తర్వాత అతడిని వివాహం చేసుకోవాలని అనుకుంది. జునైద్ పిల్లలను అంగీకరించకపోవడంతో, ఇద్దరూ కలిపి చంపేశారు. జూన్ 19వ తేదీ ఉదయం ముస్కాన్ రసగుల్లాలో విషం కలిపి పిల్లలకు ఇచ్చింది. అది వారి మరణానికి దారితీసింది.

అయితే ముస్కాన్‌ను ప్రశ్నించినప్పుడు, ఆమె భయపడిందని ఎస్ఎస్‌పీ సంజయ్ కుమార్ వర్మ తెలిపారు. తన భర్త దూరంగా ఉండటం వల్ల, తన బంధువు జునైద్‌తో వివాహేతర సంబంధం ఏర్పరచుకుందని చెప్పారు. ఇద్దరూ కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. వసీం పిల్లల ఖర్చులను భరించడానికి జునైద్ నిరాకరించాడని, దీంతో రసగుల్లాలో విషాన్ని కలిపి పిల్లలకు ఇచ్చారని తెలిపారు. ముస్కాన్‌ను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు వెల్లడించారు

# కన్న కొడుకు ముందే తల్లి దారుణం.

# ప్రియుడి కోసం భర్త హత్య

తొమ్మిదేళ్ల కొడుకు ముందే ఒక తల్లి దారుణానికి ఒడిగట్టింది. ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను అతి దారుణంగా హత్య చేయించింది. ఎంతకు తెగించిందంటే.. కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి కడతేర్చింది. ఈ దారుణమైన ఘటన రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లా ఖేర్లీ ప్రాంతంలో చోటుచేసుకుంది. అయితే, ఈ కేసులో తొమ్మిదేళ్ల చిన్నారి బాలుడు కీలక సాక్షిగా మారాడు. వీరూ అలియాస్ మాన్ సింగ్ జాతవ్ అనే వ్యక్తి తన ఇంట్లోనే అనుమానాస్పదంగా మృతిచెందాడు. అనారోగ్యం కారణంగానే తన భర్త అకస్మాత్తుగా మరణించాడని భార్య అనిత అందరినీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే, చనిపోయిన మాన్ సింగ్ కుమారుడు పోలీసులకు అసలు విషయాలు చెప్పడంతో కేవలం 48 గంటల్లోనే ఈ హత్య వెనుక ఉన్న నిజాలు బయటపడ్డాయి.

తొమ్మిదేళ్ల చిన్నారి బాలుడు చెప్పిన వివరాల ప్రకారం.. ఈ నెల 7వ తేదీన రాత్రి మా నాన్న మాన్ సింగ్ మంచంపై నిద్రపోతున్నాడు. నేను అప్పుడే నిద్రపోతున్నాను. అయితే, ఇంతలో తలుపు వద్ద ఏదో శబ్దం వినిపించింది. కళ్లు తెరిచి చూస్తే ఆ సమయంలో మా అమ్మ అనిత తలుపు తీస్తోంది. బయట చూస్తే కాశీ అంకుల్ ఉన్నాడు. అయితే, అతడితో పాటు మరో నలుగురు వ్యక్తులు కూడా వచ్చారు. నాకు బాగా భయమేసింది.. నేను లేవలేకపోయాను.. సైలెంట్‌గా ఉంటూ ఏం జరుగుతుందో గమనించాను. అయితే, వాళ్లు మా గదిలోకి వచ్చారు. అమ్మ ఏమో నాన్న పడుకున్న మంచం ముందు నిలబడి ఉంది. ఆ వ్యక్తులు నాన్నను గట్టిగా గుద్దారు, కాళ్లు విరిచారు, గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశారు. ఇక నేను వెంటనే నాన్న దగ్గరకు వెళ్తుంటే.. కాశీ అంకుల్ నన్ను బెదిరించాడు.. తర్వాత నాన్న ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి చంపేశారు. ఇక భయంతో నేను సైలెంట్‌గా ఉండిపోయాను. ఆ తర్వాత అందరూ ఇంట్లో నుండి వెళ్లిపోయారు అని ఆ బాలుడు పోలీసులకు చెప్పాడు. పోలీసుల కథనం ప్రకారం.. భార్య అనిత, కాశీ అనే వ్యక్తి ప్లాన్ ప్రకారమే మాన్ సింగ్‌ను చంపారు. ఎందుకంటే, వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఉంది. అనిత ఒక చిన్న కిరాణా షాపు నడుపుతుండగా, స్థానికంగా ఉన్న కాశీ తరచూ ఆ దుకాణానికి వెళ్లేవాడు. ఈ క్రమంలోనే వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇందుకు భర్త అడ్డుగా ఉన్నాడని, అతడిని చంపడానికి అనిత, కాశీ నలుగురు

కిరాయి హంతకులకు రూ. 2 లక్షలు సుపారీ ఇచ్చినట్టు తేలింది. బాలుడు కీలక సాక్షిగా ఉండటంతో అనిత, కాశీ సహా నలుగురు హంతకులు జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారు.

# వివాహేతర సంబంధం.. భర్తను కిరాతకంగా చంపిన భార్య



కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో దారుణమైన ఘటన చోటు చేసుకుంది. వివాహేతర సంబంధాన్ని కొనసాగించడంలో భర్త అడ్డుపడుతున్నాడని భావించిన ఓ మహిళ తన కట్టుకున్న వాడినే అత్యంత పాశవికంగా హత్య చేసింది. అనంతరం నేరాన్ని కప్పిపుచ్చేందుకు మృతదేహాన్ని దూరంగా తీసుకెళ్లి బావిలో పడేసిన దారుణ ఘటన ఇది. ఈ ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన తుమకూరు జిల్లా తిప్టూరు తాలూకాలోని కడశెట్టిహళ్లి గ్రామంలో జూన్ 24న జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కడశెట్టిహళ్లి గ్రామానికి చెందిన శంకరమూర్తి (50) తన వ్యవసాయ క్షేత్రంలోని ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నారు. ఆయన భార్య సుమంగళ తిప్టూరులోని కల్పతరు బాలికల హాస్టల్‌లో వంట మనిషిగా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఆమెకు కరదాలుశాంతే గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. తమ బంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన సుమంగళ, ప్రియుడు నాగరాజుతో కలిసి అతడిని హతమార్చాలని పథకం పన్నింది. పథకం ప్రకారం జూన్ 24న భర్త శంకరమూర్తి కళ్లలో సుమంగళ కారం పొడి చల్లింది. అనంతరం కర్రతో దారుణంగా కొట్టి, గొంతుపై కాలితో తొక్కి చంపేసింది. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ గోనెసంచిలో కుక్కి, సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న తురువెకెరె తాలూకాలోని దండనిశివర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ పొలంలోని బావిలో పడేసింది.శంకరమూర్తి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు మొదట నొణవినకెరె పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు శంకరమూర్తి మంచం వద్ద కారం పొడి ఆనవాళ్లు, పెనుగులాట జరిగిన గుర్తులు గుర్తించి అనుమానంతో విచారణ ముమ్మరం చేశారు. సుమంగళ మొబైల్ కాల్ డేటా రికార్డులను పరిశీలించి, ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం ఒప్పుకుంది.

బయటపడిన అక్రమ బంధం

# భార్యను త్యాగం చేసిన భర్త

## ప్రియుడితో వివాహం జరిపించిన వైనం

## 13 ఏళ్ల వివాహ బంధానికి ముగింపు

పదమూడేళ్ల వైవాహిక బంధానికి ఓ భర్త సంచలన ముగింపునిచ్చాడు. తన భార్య ఓ యువకుడితో సంబంధం కలిగి వుందని తెలిసి ఆవేశం చెందలేదు. వినూత్నంగా ఆలోచించి సంచలన నిర్ణయం తీసుకున్నాడు. దగ్గరుండి మరీ తన భార్యకు లవర్‌తో పెళ్లి చేయించాడు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథి జిల్లాలో ఈ పెళ్లి ఘట్టం చర్చనీయాంశంగా మారింది. ఆ యువకుడి పేరు సతయీ. అమేథీ జిల్లాలోని దఖిన్వారా గ్రామస్తుడు. మోహన్‌గంజ్ పరిధిలోని కుట్మారా గ్రామానికి చెందిన సీమను పెళ్లి చేసుకున్నాడు. గత 13 ఏళ్లుగా వీరిద్దరూ సాఫీగానే కలిసి జీవించారు. అయితే వారికి సంతానం లేదు. అకస్మాత్తుగా మూడు రోజుల క్రితమే వీరి మధ్యకు మూడో వ్యక్తి ప్రవేశించాడు. దీంతో సతయీ - సీమల వివాహ బంధం కొత్త మలుపు తిరిగింది. సీమను కలవడానికి ఆమె ప్రేమికుడు శివానంద్ నేరుగా సతయీ ఇంటికి చేరుకున్నాడు. సీమ, శివానంద్ కలిసి ఉండగా చూసిన సతయీ షాక్‌కు గురయ్యాడు. అయితే ఆవేశానికి లోను కాలేదు. కాస్త భిన్నంగా ఆలోచించాడు. తన భార్య సీమను శివానంద్‌కే ఇచ్చి పెళ్లి జరిపించాడు. ఐదేళ్ల క్రితం తొలిసారి శివానంద్‌ను సీమ చూసింది. తొలి చూపులోనే వీరిద్దరూ లవ్‌లో పడ్డారు. ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆ తర్వాత సీక్రెట్‌గా కలవడం మొదలుపెట్టారు. ఈక్రమంలో ఈసారి సీమను కలవడానికి వచ్చిన శివానంద్ దొరికిపోయాడు. అతడిని సీమ భర్త సతయీ చూశాడు. సతయీ వయసు 35 ఏళ్లు. సీమ వయసు 32 ఏళ్లు. శివానంద్ వయసు 25 ఏళ్లు. తన కంటే ఏడేళ్లు చిన్నవాడైన శివానంద్‌తో సీమ లవ్‌లో పడటం. భర్త ఓకే చెప్పిన వెంటనే అతడిని పెళ్లి చేసుకోవడం గమనార్హం.

### భార్యను చూస్తే భయం వేసేది: సతయీ

“లవర్ శివానంద్‌ను పెళ్లి చేసుకొమ్మని సీమను ఒప్పించడానికి చాలా కష్టపడ్డాను. నేరుగా సీమ వాళ్ల నాన్నను ఇంటికి పిలిపించి మాట్లాడాను. ఆయనతో కూడా

చెప్పించాను. ఎట్టకేలకు వాళ్లిద్దరికి రిజిస్టర్ మ్యారేజ్ చేయించాను. లవర్‌తో సీమను చూసినప్పటి నుంచి నాకు భయం మొదలైంది. ఆమెను చూస్తే భయపడేవాడిని. అందుకే ఆమెకు లవర్‌తో పెళ్లి చేయించా. సీమ సంతోషంగా శివానంద్‌తో కలిసి వెళ్లిపోయింది" అని భర్త సతయీూ ఆనందంగా చెప్పాడు.

### అందరితో చర్చించాకే పెళ్లి చేశాడు : న్యాయవాది రామ్‌కృష్ణ భారతి

"సతయీూ భార్య సీమకు శివానంద్ అనే యువకుడితో సంబంధం ఉంది. ఈ విషయాన్ని సీమ తల్లిదండ్రులకు ఫోన్ చేసి సతయీూ చెప్పాడు. అనంతరం వాళ్లు వచ్చి దీని గురించి ఇంట్లో చర్చించారు. చివరకు సీమకు శివానంద్‌తో పెళ్లి చేయించారు" అని న్యాయవాది రామ్ కృష్ణ భారతి తెలిపారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఇలాంటిదే మరో పెళ్లి..

## లవర్‌తో ఉండగా భార్యను పట్టుకున్న భర్త- వెంటనే వివాహం

ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లా దాన్ బహాదూర్ డీహ్ గ్రామం అది. ఈ ఊరికి చెందిన హరిశ్చంద్ర, కరిష్మాలకు 15 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. 11 ఏళ్ల కుమార్తె, 7 ఏళ్ల కుమారుడు ఉన్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో హరిశ్చంద్ర పనిచేస్తుంటాడు. ఆరోగ్యం బాగా లేక ఇటీవలే అతడు స్వగ్రామానికి వచ్చాడు. వైద్యపరమైన శస్త్రచికిత్స ఒకటి చేయించుకొని చికిత్స పొందుతున్నాడు. అయితే ఇటీవలే ఒకరోజు శివరాజ్ చౌహాన్ అనే వ్యక్తితో కరిష్మా కలిసి ఉందని ఇరుగుపొరుగు వారు హరిశ్చంద్రకు సమాచారాన్ని అందించారు. పరుగుపరుగున ఇంటికి చేరుకున్న హరిశ్చంద్ర మరో వ్యక్తితో కరిష్మా కలిసి ఉండడం చూశాడు. వారిద్దరినీ హరిశ్చంద్ర రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాడు. వెంటనే వాళ్లను గ్రామ శివారులోని ఒక ఆలయానికి తీసుకెళ్లి పెళ్లి చేయించాడు. కరిష్మా నుదుటిపై శివరాజ్ చౌహాన్ సిందూరం పెట్టాడు. వారిద్దరూ పూలమాలలు వేసుకొని వివాహ ఘట్టాన్ని పూర్తి చేశారు.

### విషమిచ్చి చంపాలని ప్రయత్నించింది : హరిశ్చంద్ర, బాధిత భర్త

"ఇప్పుడు నా భార్యతో నాకు ఎలాంటి సంబంధమూ లేదు. ఒకసారి ఆమె నాకు విషం ఇచ్చి చంపడానికి ప్రయత్నించింది. నా కొడుకు మందులోనూ విషం కలిపి ఇవ్వడానికి ప్రయత్నించింది. గతంలో ఈ అంశాలపై కరిష్మాతో నేను గొడవకు దిగాను. అప్పట్లో పోలీసులు మా మధ్య రాజీ కుదిర్చారు. ఆ తర్వాత కూడా కరిష్మా వివాహేతర సంబంధం కొనసాగించింది. అందుకే కరిష్మాకు ఆమె లవర్‌తో పెళ్లి చేశాను" అని కరిష్మా భర్త హరిశ్చంద్ర వివరించారు.

## - సత్యసాయి జిల్లాలో దారుణం -

# బాలికపై అఘాయిత్యం సెల్‌ఫోన్‌లో వీడియో

### బాలికను బెదిరించి కొన్ని నెలలుగా దారుణం - 13 మందిపై కేసు

శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన దళిత బాలికపై పలువురు అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఈ కేసు విచారణలో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బాలిక 8వ తరగతి చదువుతోంది. ప్రేమిస్తున్నానంటూ గ్రామానికి చెందిన అభిషేక్ అనే యువకుడు వెంటపడి ఆమెను నమ్మించాడు. అనంతరం అత్యాచారం చేశాడు. ఈ విషయాన్ని తన స్నేహితులతో పంచుకున్నాడు. అభిషేక్‌కు సన్నిహితుడైన మరో యువకుడు బాలికపై అత్యాచారం చేయడమేకాక ఆ దురాగతాన్ని మరో యువకుడితో సెల్‌ఫోన్‌లో వీడియో తీయించాడు. తరువాత గ్రామంలో మరికొందరికి ఈ వీడియో వాట్సప్‌లో పంపారు. స్కూల్‌కు చదువుకునేందుకు వెళుతున్న ఆ బాలికపై కన్నేసిన 13 మంది యువకులు సెల్‌ఫోన్‌లో ఆ వీడియో చూపించి బెదిరిస్తూ కొన్ని నెలలుగా అఘాయిత్యానికి పాల్పడుతూ వచ్చారు. బాలిక గర్భం దాల్చడంతో ఈ విషయం బయటకు వచ్చింది. జరిగిన విషయాన్ని బాలిక కుటుంబ సభ్యులకు చెప్పింది. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు కుటుంబ సభ్యులు సిద్ధం కావడంతో యువకుల తరఫున కొంతమంది పెద్దమనుషుల అవతారం ఎత్తి పంచాయితీ చేశారు. కేసు నమోదు కాకుండా బాలికతోపాటు తల్లిదండ్రులను యువకులు, పెద్ద మనుషులు దగ్గరలో ఉన్న గుట్టల్లోకి తీసుకెళ్లి నిర్బంధించినట్లు తెలుస్తోంది.

ఈ విషయం అంతా వెలుగులోకి రావడం, గ్రామంలో బాలిక కుటుంబం కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారం వెళ్లింది. ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, రామగిరి సీఐ శ్రీధర్ ఈ ఘటనపై విచారణ చేపట్టి, గాలింపు నిర్వహించి శు క్రవారం బాలిక కుటుంబ సభ్యులను గుర్తించారు. పోలీసులు తనిఖీలు నిర్వహించి ఏడుగురు యువకుల్ని పట్టుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధర్మవరం డీఎస్పీ ఆఫీస్‌కి ఎస్పీ వి. రత్న చేరుకొని బాధితురాలి నుంచి

వివరాలు తెలుసుకున్నారు. అదే విధంగా బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పోలీసుల అదుపులో ఉన్న ఏడుగురు యువకులను డీఎస్పీ హేమంత్‌కుమార్ విచారించారు.

బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అభిషేక్, ప్రతీశ్, గిరి, రాజేశ్, జుక్కు, అంజి, మురళి, మహేశ్, వర్ధన్, హేమంత్, కార్తిక్, నంద, హరియాన్ చెర్వు నాగరాజుపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు రామగిరి సీఐ శ్రీధర్ తెలిపారు. ఈ ఘటన వెలుగులోకి రాకుండా పంచాయితీ నిర్వహించిన మరో ఇద్దరి వ్యక్తులపైనా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పెళ్లి చేసుకుంటానని లైంగిక దాడి

## పెట్టుబడుల పేరుతో రూ.24 లక్షల వసూలు

బేగంపేటకు చెందిన ఓ మహిళ (47)కు ఆన్‌లైన్ ద్వారా పరిచయమైన ముంబయికి చెందిన కల్పేష్ శశికాంత్ కక్కడ్ (42) అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడంతో పాటు రూ.లక్షల్లో వసూలు చేసి పరారయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం, రసూల్‌పురాకు చెందిన మహిళకు మొదట ఫేస్‌బుక్ రిక్వెస్ట్‌ను పంపాడు.

ఆ తర్వాత ఆమెతో రోజూ ఛాటింగ్ చేసి పరిచయం పెంచుకున్నాడు. ఆపై ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. 2023 జనవరిలో నగరానికి వచ్చిన శశికాంత్ బేగంపేటలోని ఓ హొటల్‌లో బస చేశాడు. బాధితురాలిని పలుమార్లు అక్కడికి రప్పించి మాట్లాడాడు. తనకు పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నాయని నమ్మించాడు. తనని పెళ్లి చేసుకుంటానని మాటిచ్చాడు. పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు.

బాధితురాలి సోదరి కుమార్తె బ్యాంకు ఖాతాను ఉపయోగించి షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాడు. ఇందుకు బాధితురాలితో పాటు ఆమె బంధువుల నుంచి రూ.22 లక్షల వరకు అప్పుగా తీసుకున్నాడు. మరోసారి పెట్టుబడులంటూ వారి నుంచి రూ.2 లక్షలు తీసుకున్నాడు. అనంతరం ముంబయికి పారిపోయాడు. బాధితురాలు ఫోన్ చేసి పెళ్లి, డబ్బు విషయం అడగ్గా సన్నిహితంగా ఉన్న సమయంలో తీసుకున్న ఫొటోలు, వీడియోలు తన వద్ద ఉన్నాయని, వాటిని వైరల్ చేస్తానని బెదిరించాడు. ఆమె బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు అతనిపై మోసం, అత్యాచారం కింద కేసు నమోదు చేశారు.

# బాలికపై జూనియర్ లెక్చరర్ లైంగిక దాడి

## పోక్సో కేసు నమోదు - రిమాండ్‌కు తరలించిన పోలీసులు!

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దారుణమైన ఘటన చోటు చేసుకుంది. పదేళ్ల బాలికపై జూనియర్ లెక్చరర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఓ గురుకుల విద్యాలయంలో ఓ బాలిక ఐదో తరగతి చదువుతుంది. కొద్ది రోజుల క్రితం బాలిక రజస్వల కాగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలు విద్యార్థిని తల్లిదండ్రులకు విషయాన్ని అందజేసింది. ఇది ఏప్రిల్ 4వ తేదీన జరిగింది. అనంతరం తల్లిదండ్రులు గురుకులానికి చేరుకుని ఆ బాలికను ఇంటికి తీసుకెళ్లారు. వార్షిక పరీక్షలు మొదలుకావడంతో విద్యార్థినిని తిరిగి గురుకులానికి పంపించారు. పరీక్షల అనంతరం వేసవి సెలవుల్లో ఇంటికి వచ్చిన బాలికకు నెలసరి రాకపోవడం, విపరీతంగా కడుపునొప్పి, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తడంతో తల్లిదండ్రులు పలు ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ చికిత్స కోసం తిప్పారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ డాక్టర్ బాలికపై ఎవరైనా లైంగిక దాడికి పాల్పడ్డారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. దాంతో ఆ బాలికతో తల్లిదండ్రులు వివరంగా మాట్లాడారు. అప్పుడు విషయం బయటపడింది. గత నెలలో ఓ జూనియర్ లెక్చరర్ గురుకులంలోని గదిలోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడని చెప్పింది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నేరుగా వెళ్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు నిందితుడిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ విషయంలో గురుకుల సిబ్బందితో పాటు కేర్‌టేకర్‌పై చర్యలు తీసుకోవాలని బాధితురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆ బాలికకు మెరుగైన చికిత్స అందించడం కోసం మరో ఆసుపత్రికి తరలించారు.

# పెళ్ళికి ఒప్పించి.. ప్రియురాలిని హతమార్చి..

## గోవాలో విషాదంగా ముగిసిన కర్ణాటక ప్రేమికుల కథ

వారిద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్లి కూడా చేసుకుందాం అనుకున్నారు. పెళ్లి కోసం గోవా వెళ్లారు. సంతోషంగా గడుపుతున్న టైంలో.. ఊహించని దారుణం చోటుచేసుకుంది.

పెళ్లి కోసం తీసుకువచ్చిన ప్రియురాలిని ప్రియుడు చంపేశాడు. ప్రియురాల్ని చంపి.. అడవుల్లో పడేశాడు. చివరకు పోలీసులకు చిక్కి జైలు పాలయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే... నార్త్ బెంగళూరుకు చెందిన సంజయ్ కెవిన్ అనే 22 ఏళ్ల యువకుడు.. అదే ప్రాంతానికి చెందిన రోషిణి మోసెస్ గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకుందామని నిశ్చయించుకున్నారు. పెళ్లి చేసుకోవడానికి 3 రోజుల క్రితం గోవా వెళ్లారు. కొన్ని గంటల పాటు అక్కడ బాగా ఎంజాయ్ చేశారు. అయితే, ప్రేమ విషయంలో ఇద్దరి మధ్యా గొడవ మొదలైంది. ఆ గొడవ చినికి చినికి గాలి వానలా తయారు అయింది. రోషిణి మాటకు మాట సమాధానం చెబుతుండటంతో సంజయ్ తట్టుకోలేకపోయాడు. కత్తితో రోషిణి గొంతు కోసేసి చంపేశాడు. తర్వాత శవాన్ని అడవిలోకి తీసుకెళ్లి పారేశాడు. స్థానికులు ఆ శవాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల దర్యాప్తులో సంజయ్ గురించి తెలిసింది. అతడ్ని అదుపులోకి తీసుకుని విచారించారు. సంజయ్ చేసిన మర్డర్ ఒప్పుకున్నాడు. ప్రేమ విషయంలో గొడవ కారణంగా హత్య చేసినట్లు పోలీసులకు చెప్పాడు.

# అమృత్‌సర్‌లో పరువు హత్యలు

## ప్రేమలో పడ్డ కూతురిని, ప్రియుడ్ని చంపిన తండ్రి

పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారాన్ని జీర్ణించుకోలేక ఓ తండ్రి కన్న కుమార్తెను హత్య చేశాడు. కుమార్తెతో పాటు ఆమె ప్రియుడిని కూడా కత్తితో నరికి హతమార్చాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హత్యకు గురైన యువతీయువకులు సమీప గ్రామాలకు చెందినవారు. సదరు యవకుడు ట్రాక్టర్‌లో మట్టి ఎత్తే పనిచేసేవాడు. అతడు యువతి ఇంటి వద్ద మట్టి వేశాడు. ఆ సమయంలో ఇద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారింది. ఆ విషయం తెలుసుకున్న యువతి తండ్రి తీవ్రంగా ఖండించాడు. కత్తితో కుమార్తెను, ఆమె ప్రియుడిని దారుణంగా హతమార్చాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ప్రేమ వ్యవహారం కారణంగానే కుమార్తెను, ప్రేమికుడిని నిందితుడు చంపాడని డీఎస్పీ ఇంద్రజిత్ సింగ్ తెలిపారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితుడిని అరెస్టు చేశామని, దర్యాప్తులో అన్ని విధాలుగా ప్రశ్నిస్తామని వెల్లడించారు.

# అక్కడ మహిళలను ఎగతాళి చేస్తే గుండు కొట్టిస్తారు



## మద్యం తాగితే స్తంభానికి కట్టేస్తారు

## తమిళనాడు జాలర్ల గ్రామంలో కొత్త తీర్మానాలు

తమిళనాడులోని నాగపట్టినం జిల్లాలో జాలర్లు అధికంగా నివసించే ఓ కుగ్రామంలో మహిళలను ఎగతాళి చేసే వారికి గుండు కొట్టించడం, మద్యం తాగి వచ్చే వారిని రోజంతా ఆలయ స్తంభానికి కట్టివేయడం వంటి శిక్షలను అమలు చేయాలంటూ చేసిన తీర్మానాలను గ్రామసభలో ఆమోదించి, అమలు చేస్తున్నారు. గ్రామసభలో చేసిన తీర్మానాలను అందరికీ తెలిసేలా బ్యానర్లు కూడా కట్టారు. నాగపట్టినం జిల్లా వేదారణ్యం సమీపం పంచనాతికులం నడుచేది పంచాయతీ పరిధిలోని సిరుతలైకాడులో సుమారు రెండువేల మంది నివసిస్తున్నారు. వీరికి చేపల వృత్తి ప్రధానమైనది. కొంతకాలంగా గ్రామానికి చెందిన యువకులు మద్యానికి బానిసలు మారడం ఆందోళనకు గురిచేసింది. ఆ సమస్య పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు నిర్ణయించారు. గ్రామ పెద్ద నామకోటి నేతృత్వంలో గ్రామస్తులు సమావేశమయ్యారు. మద్యం తాగి గ్రామంలో ప్రవేశించి ఘర్షణలకు పాల్పడే వారిని మారియమ్మన్ ఆలయ స్తంభానికి రోజంతా కట్టిపడేయాలని, వారి వాహనాలు స్వాధీనం చేసుకోవాలని మొదటి తీర్మానం చేశారు. ఇక మహిళలను ఎగతాళి చేయడం, ప్రేమ పేరుతో యువతుల వెంటపడడం తదితర ఘటనలకు పాల్పడే వారిని గుర్తించి ఆలయం ముందు గుండు గీయించాలని రెండో తీర్మానం చేశారు. ఈ తీర్మానాలు అందరూ తెలుసుకునేలా గ్రామంలోని పలు ప్రాంతాల్లో బ్యానర్లు ఏర్పాటుచేశారు.




అడుగడుగునా పోకిరీల బెడద..
పెరుగుతున్న వేధింపుల రొద

# మారుమూల ప్రాంతాలనుంచి

# గిరిజన మహిళల అక్రమ రవాణా

## ఆసిఫాబాద్ జిల్లాలో కలకలం

## యువతులను మధ్యప్రదేశ్‌కు తరలించిన ముఠా సభ్యులు

## 9 మంది నిందితులను గుర్తించిన పోలీసులు

మహిళల అక్రమ రవాణాతో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి మహిళలను అక్రమ రవాణా చేస్తున్న విషయం బయటకు పొక్కడంతో ఈ విషయం తెరపైకి వచ్చింది. అమాయకులైన యువతులను మభ్యపెట్టి, మధ్యప్రదేశ్‌కు అమ్మిన సంఘటన బాధితుల ఫిర్యాదుతో బయటకి వచ్చింది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డీఎస్పీ రామానుజన్, స్థానిక సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం, ఆసిఫాబాద్ మండలంలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన యువతి ఏడాది క్రితం తప్పిపోగా, ఆమె తండ్రి అప్పటి నుంచి కుమార్తె కోసం గాలిస్తున్నాడు. అయితే ఓ కానిస్టేబుల్ ఆ యువతిని రూ.1.30 లక్షలకు మధ్యప్రదేశ్‌కు చెందిన వారికి విక్రయించాడు. అదే వ్యక్తి ఇటీవల యువతి ఆధార్ కార్డుపై తన మొబైల్ నంబర్ నమోదు చేయించాడు. అయితే కార్డు నేరుగా బాధితురాలి ఇంటికి పోస్టులో వచ్చింది. కార్డులో ఉన్న ఫోన్ నంబర్‌కు డయల్ చేయగా, అది మధ్యప్రదేశ్‌కు చెందినదిగా తెలిసింది. ఈ విషయంపై యువతి తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో మరో మహిళ మధ్యప్రదేశ్‌లోని వ్యభిచార గృహం నుంచి తప్పించుకుని వచ్చి ఫిర్యాదు చేయడంతో ముఠా గుట్టు రట్టయింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారంతా నేరం అంగీకరించారు. ఇందుకు సంబంధించిన తొమ్మిది మంది నిందితులను గుర్తించగా, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురి కోసం పోలీసు బృందాలు వెతుకుతున్నాయి.

ఈ ముఠా సభ్యులు మొదటి యువతిని రూ.1.30 లక్షలకు అమ్మి వేయగా, రెండో యువతిని రూ.1.10 లక్షలకు అమ్మేసినట్లు విచారణలో తేలింది. 9 మంది నిందితుల్లో ఐదుగురు మహిళలు కాగా, నలుగురు పురుషులు ఉన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితుల్లో ఏ1 గా మంచిర్యాలలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన పరికిపండ్ల విజయలక్ష్మి, ఏ-2గా జిల్లా కేంద్రంలోని టీఆర్ నగర్‌కు చెందిన సత్యంశెట్టి సుజాత, ఏ-3గా రాజంపేటకు చెందిన పంచపుల, ఏ-4గా వాంకిడి మండలం బెండరకు చెందిన తాడూరి ఉష, ఏ-5గా సస్పెండ్ అయిన కానిస్టేబుల్ హరిదాస్, ఏ-6గా మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చెందిన దుర్గం సుధాకర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని జావ్రాకు చెందిన ఏ7 రమేశ్ గౌడ్, ఏ8 సురేఖ, ఏ9 జగదీశ్ పరారీలో ఉన్నట్లు వివరించారు. పరారీలో ఉన్నవారిని పట్టుకునేందుకు తెలంగాణ నుంచి ప్రత్యేక బృందం మధ్యప్రదేశ్ వెళ్లినట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారి నుంచి ఒక ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌తో పాటు రూ.50 వేలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో హరిదాస్, సురేఖ పదేపదే ఇటువంటి కేసులలో నిందితులుగా ఉన్నారు. బాధితులు ఇద్దరూ ఎస్టీలు కావడంతో ఎస్సీ, ఎస్టీ కేసులతో పాటు మానవ అక్రమ రవాణా, లైంగిక నేరం, అనైతిక నేరాల కింద కేసులు నమోదు చేశారు. ఒంటరి మహిళలు, పెళ్లికాని వారు, భర్త చనిపోయిన వారినే లక్ష్యంగా చేసుకొని ఇటువంటి ముఠాలు పని చేస్తున్నాయని పోలీసులు తెలిపారు. ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి వారు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# 100మంది భారతీయుల అక్రమ రవాణా!

## పాకిస్తాన్, దుబాయ్ దేశాలకు అమ్మకం
## హరియాణా శివాలయంలో రహస్య లేఖ కలకలం

హరియాణాలోని శివాలయంలో దొరికిన ఓ రహస్య లేఖ కలకలం రేపింది. ఆ లేఖలో దేశవ్యాప్తంగా 100 మందిని కిడ్నాప్ చేసి పాకిస్థాన్, దుబాయ్‌కి అక్రమ రవాణా చేసినట్లు ఉంది. హిస్సార్‌లోని రెడ్ స్క్వేర్ మార్కెట్‌లోని శివాలయం వద్ద ఆలయ పూజారి సురేశ్‌కు ఈ లెటర్ లభ్యమైంది. శివాలయం పూజారి సురేశ్ ఉదయం 6 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచినప్పుడు గోధుమ రంగు కవరులో




ఒక లేఖ కనిపించింది. దానిని తెరిచి చూశాడు. అందులో సంచలన విషయాలు ఉన్నాయి. ఆ లెటర్‌పై తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన ఆలకుంట సంపత్ చిరునామా ఉంది. దీంతో పూజారి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు లేఖను స్వాధీనం చేసుకున్నారు. దానిలోని విషయాలను పరిశీలించారు. హిస్సార్, అంబాలా, గురుగ్రామ్, సిర్సా, రేవారి, గంగానగర్, అజ్మీర్, నర్వానా సహా దేశంలోని వివిధ నగరాల నుంచి 80- 100 మందిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి దుబాయ్, పాకిస్థాన్‌కు విక్రయించినట్లు లేఖలో ఉంది. ఘటన తీవ్రతను గమనించిన పోలీసులు లేఖను సీనియర్ అధికారులకు అందించారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. “నేను నా పేరును వెల్లడించను. మేము 2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించాం. ఫతేహాబాద్‌కు చెందిన ఒక కుటుంబం మాకు

సహాయం చేసేది. వారు లక్ష్యాలను ఎంచుకుని ప్రేమ లేదా డబ్బు లావాదేవీల ద్వారా ప్రజలను వలలో వేసుకునేవారు." అని గుర్తుతెలియని వ్యక్తి లేఖ రాశారు. హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్, అంబాలా వాసి దిగ్విజయ్, నర్వానాకు చెందిన నవీన్ రోహిలా, గురుగ్రామ్ వాసి అమర్‌నాథ్, ఎల్లనాబాద్ కు చెందిన వినోద్ కుమార్, అమిత్ బాగ్రీ, రేవారీకి చెందిన అన్ను గులాటి, గంగానగర్‌కు చెందిన రోహిణి, సన్నీ, అజ్మీర్‌కు చెందిన అంకిత్ శర్మ, సిర్సాకు చెందిన అనూజ్, యాజ్‌పుర్‌కు చెందిన నరేశ్‌ను వేరే దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. ఇందులో ఒకరు పాకిస్థాన్ నుంచి పారిపోయారని కూడా లెటర్‌లో చెప్పారు. మహిళా ముఠా నాయకురాలు పారిపోయిన యువకుడిని పట్టుకుని చంపమని లేదా అతని కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయమని బెదిరిస్తోందన్నారు. ఆమె తన కుటుంబానికి హాని చేస్తానని బెదిరిస్తోందని, అందుకే భయపడి ఈ లేఖ రాస్తున్నానని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తి రాసిన లేఖలో హిస్సార్‌కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు.

ఇదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిస్సార్‌లో సుమిత్ అనే పేరు ఉన్న నాలుగైదు మంది కనిపించకుండాపోయినట్లు తేలింది. వారిలో ఎవరు అక్రమ రవాణాకు గురయ్యారో తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కుటుంబాలను సంప్రదించారు. అలాగే అక్రమ రవాణాకు సాయం చేసిన ఫతేబాద్‌కు చెందిన కుటుంబం కోసం పోలీసులు వెతకడం ప్రారంభించారు.

పాకిస్థాన్, దుబాయ్ వంటి ప్రదేశాలకు భారతీయుల అక్రమ రవాణా జరుగుతుందని ప్రస్తావించడం వల్ల దర్యాప్తు సంస్థలు ఈ లేఖను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు చేపట్టడానికి హరియాణా పోలీసులు కేంద్ర సంస్థలను సంప్రదించారు. అదే సమయంలో లేఖలో పేర్కొన్న వ్యక్తుల అదృశ్యాన్ని ధ్రువీకరించడానికి వారి కుటుంబాలను సంప్రదిస్తున్నారు. మానవ అక్రమ రవాణా గురించి లెటర్ వైరల్ కావడం వల్ల హిస్సార్, దాని పరిసర ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది. స్థానికులు తమ భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండి, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరిగితే తమకు ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరారు. లేఖ కవరుపై పేరు ఉన్న వ్యక్తిని కనుగొనడానికి ఫోరెన్సిక్ విశ్లేషణ జరుగుతోందని హిస్సార్ పోలీసు సూపరింటెండెంట్ శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. తాము ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఈ లేఖపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. అతి త్వరలో నిజం అందరికీ తెలుస్తుందన్నారు. పుకార్లను పట్టించుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యలు

## తీవ్రంగా ఖండించిన జాతీయ మహిళా కమిషన్

## డీజీపీకి లేఖ రాసిన ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్

అమరావతి మహిళలపై జర్నలిస్టు కృష్ణంరాజు వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా ఖండించింది. మీడియాలో వచ్చిన కథనాలన్నీ సుమోటోగా తీసుకున్నట్లు జాతీయ మహిళా కమిషన్ వెల్లడించింది. ఈ మేరకు ఏపీ డీజీపీకి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. జర్నలిస్టు కృష్ణంరాజు వ్యాఖ్యలపై విచారణ జరపాలని జాతీయ మహిళా కమిషన్ లేఖలో పేర్కొంది. మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలి: మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలను ఖండించింది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజయ రహత్కర్ డీజీపీకి లేఖ రాశారు. దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ లేఖలో పేర్కొంది. ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని సూచించింది.

# మహిళలపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

## అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలపై అర్చన మజుందార్ ఆగ్రహం

ఆడవారి పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం చాలా పెద్ద నేరమని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చన మజుందార్ అన్నారు. రాష్ట్రంలో పర్యటించిన ఆమె మంగళగిరిలోని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యాలయంలో మహిళా కమిషన్ ఛైర్మన్ డా. రాయపాటి శైలజతో పాటు అక్కడి మహిళలతో సమావేశమయ్యారు. అమరావతి మహిళలపై మురికి వ్యాఖ్యలపై సుమోటోగా కేసు నమోదు చేశామని వివరించారు. వారిని కించపరిచేలా టీవీ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై అధికారుల నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు. నిందితులు క్షమాపణలు చెప్పినా సరిపోదన్నారు. వారికి కఠిన శిక్షపడేలా చూస్తామని పేర్కొన్నారు. అనంతరం అర్చన మజుందార్ విజయవాడ వెళ్లారు. అక్కడ సిద్ధార్థ వైద్య కళాశాల, పాత ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. దేశంలో మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగినా కఠిన చర్యలు తప్పవని

అర్చన మజుందార్ హెచ్చరించారు. స్త్రీలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని చెప్పారు. పదికి మించి సిబ్బంది పని చేస్తున్న ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

మహిళల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై అందరికి తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని అర్చన మజుందార్ అధికారులను ఆదేశించారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీని వారంలో ఏర్పాటు చేయాలని చెప్పారు. అనంతరం పాతాసుపత్రిలోని గైనకాలజీ వార్డు, పీడియాట్రి వార్డులను పరిశీలించారు. ఒక్క పడకపై ఇద్దరు, ముగ్గురు ఉండటాన్ని గమనించి అధికారులను ఆమె ప్రశ్నించారు పక్కనే అదనపు భవనం నిర్మాణంలో ఉన్నట్లు అర్చన మజుందార్‌కు అధికారులు తెలిపారు. వైద్య సామగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని అర్చన మజుందార్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని వన్‌స్టాఫ్ సెంటర్‌ను పరిశీలించారు. అక్కడ మొక్కను నాటారు. బాలికలు, మహిళల రక్షణతో పాటు వారి సాధికారిత కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు. విజయవాడ పాత ఆసుపత్రిలో చిన్న చిన్న సమస్యలున్నా అవన్ని పరిష్కారమయ్యేవని తెలిపారు. ఐసీసీ విభాగం ద్వారా బాధిత మహిళకు న్యాయం జరగకపోతే రాష్ట్ర, జాతీయ మహిళా కమిషన్ దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా కమిషన్ ఛైర్మన్ డా. రాయపాటి శైలజ పేర్కొన్నారు. ప్రతి మహిళా ప్రశాంత వాతావరణంలో పనిచేసేలా మహిళా కమిషన్ చర్యలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏ.ఏడుకొండలరావు, విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్ డా.ఏవీ రావు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు కృష్ణంరాజుకు అరెస్టు, బెయిల్

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతన్ని భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్‌టవర్ లోకేషన్ ఆధారంగా పట్టుకున్నారు. కృష్ణంరాజు వెంట ఉన్న మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రిమాండ్‌లో ఉన్న కృష్ణంరాజుకు హైకోర్టు జూలై 1న షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా.. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కొమ్మినేనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో ఏపీ పోలీసులు జర్నలిస్ట్ కొమ్మినేనిని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచడంతో రిమాండ్ విధించారు. ఆ తర్వాత కొమ్మినేని సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో తక్షణం విడుదల చేయాలని ఆదేశించింది.

# తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్‌గా సరిత



పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఆ కోవకు చెందిన యువతే భువనగిరి జిల్లాకు చెందిన సరిత. దేశంలోనే తొలి మహిళా బస్సు డ్రైవర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు ప్రముఖుల నుంచి ఎన్నో అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకుంది. మారుమూల ప్రాంతం నిరుపేద కుటుంబంలో పుట్టి బతుకు దెరవు కోసం కొనాళ్లు దర్జీగా పనిచేసింది. తొలుత ఆటో నడుపుతూ ఆపై ఢిల్లీలో బస్సు డ్రైవర్‌గా మారి దేశంలో తొలి మహిళా బస్సు డ్రైవర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సు నడుపుతున్న ఈ యువతి పేరు సరిత. యాద్రాద్రి భువనగిరి జిల్లా సీత్యాతండాకు చెందిన రామ్‌కోటి, రుక్క దంపతుల 5వ కుమార్తె. కుటుంబ సమస్యలతో ఏడో తరగతిలోనే చదువు ఆపేసింది. ఓపెన్ స్కూల్లో పదో తరగతి పూర్తి చేసి హెవీ వెహికల్ లైసెన్సు పొందింది. ఓ మహిళా అధికారిణి సాయంతో ఢిల్లీకి వెళ్లి కొన్నాళ్లు కారు డ్రైవరుగా పని చేసింది. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో 2015లో బస్సు డ్రైవర్ కొలువుకు దరఖాస్తు చేసి అప్పటి సీఎం కేజ్రీవాల్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంది. సుమారు 10 ఏళ్ల పాటు డ్రైవర్‌గా పని చేశానని వివరించింది. సరిత సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం కొమరంభీం అవార్డు ప్రదానం చేసింది. తల్లిదండ్రులు వృద్ధులు కావడంతో ఢిల్లీలో ఉద్యోగం వదులుకొని తిరిగి సొంత గ్రామానికి వచ్చింది. ఆర్టీసీలో ఎలాగైన కొలువు చేయాలని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో పాటు అధికారులను కలిసి పరిస్థితి వివరించింది. స్పందించిన వారు సరితకు ఎలక్ట్రిక్ బస్సులో డ్రైవర్‌గా అవకాశం కల్పించారు. ప్రస్తుతం హైదరాబాద్ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నానని, తెలంగాణలో తొలి మహిళా డ్రైవర్‌గా రికార్డు అందుకోవడం చాలా సంతోషం ఉందని, ఆర్టీసీలో తన ఉద్యోగాన్ని పర్మినెంట్ చేస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేసింది.

# మహిళలు ముట్టడిస్తే కట్టడి చేస్తాం

## మహిళా ఆందోళనకారుల నియంత్రణకు 'ఉమెన్ స్వాట్ టీమ్'

## ప్రత్యేక శిక్షణ తీసుకున్న మహిళా కానిస్టేబుళ్లు




శాంతి భద్రతలు కాపాడటం, ప్రజలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ఆ మహిళా కానిస్టేబుల్స్ తెగువ చూపుతున్నారు. నిరసనలు జరిగినప్పుడు పురుష పోలీసులు తమను ముట్టుకున్నారని మహిళా ఆందోళకారులు ఆరోపించిన పలు సందర్భాలు ఉన్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా మహిళా పోలీసులకు ప్రత్యేక శిక్షణను ఇచ్చి షిఫ్ట్ ఉమెన్ యాక్షన్ టీమ్‌ను సిద్ధం చేసింది. ఈ స్వాట్ బృందం కరాటే, క్రౌమెగా, కత్తిసాము వంటి విద్యల్లో ఆరితేరారు. శిక్షణలో నేర్చుకున్న మెళకువలతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఎదుట ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యతనిస్తోన్న పోలీస్ శాఖ అందుకు తగిన సిబ్బందిని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంది. ప్రజాసంఘాలు,

రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు పలు సందర్భాల్లో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టడం సర్వసాధారణం. ఆ సమయంలో పోలీసులు ఆందోళకారులతో వ్యవహరిస్తున్న తీరు మీద భిన్నాభిప్రాయాలు వినిపిస్తూ ఉంటున్నాయి. ఏ అంశంపైనా ధర్నాలు చేసినా మహిళలను ముందు పెట్టి చేస్తున్నారు. మహిళా నిరసనకారులను అదుపులోకి తీసుకునేటప్పడు పురుష పోలీసులు తమను ఎలా అరెస్టులు చేస్తారని ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి వాటిని దృష్టిలో పెట్టుకున్న పోలీసు ఉన్నతాధికారులు స్వాట్ బృందాన్ని సిద్ధం చేశారు. ఈ బృందంలోని సభ్యులు కూడా అందరిలాగానే 9 నెలలు ట్రైనింగ్ తీసుకుంటారు. వీరు 45 రోజులు అదనంగా కరాటే, క్రామెగా, జిమ్, రన్నింగ్, కత్తిసాము, షూటింగ్ తదితర అంశాల్లో శిక్షణ పొందారు.



మహిళా ఆందోళనకారులను అదుపులోకి తీసుకునేటప్పుడు ఎలాంటి ఇబ్బందికలగకుండా వారిని లిఫ్ట్ చేసి వ్యాన్‌లోకి ఎక్కించే వరకు.. అన్ని జాగ్రత్తలను పాటిస్తారు. గోషామహల్ పోలీస్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారుల ముందు శిక్షణలో నేర్చుకున్న విన్యాసాలను ప్రదర్శించి మన్ననలు పొందారు. తాము అన్ని రకాలుగా ఫిట్ అయ్యాకే స్వాట్ టీమ్ లోకి వచ్చామని శిక్షణ పొందిన మహిళా కానిస్టేబుళ్లు చెబుతున్నారు. మహిళా పోలీసులు విధుల్లోకి వెళ్లే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై పూర్తి తర్ఫీదు పొందారని శిక్షకులు తెలిపారు. నిరసనకారులు ఎంత బరువున్నా సులభంగా లిఫ్ట్ చేసేలా మెళకువలు నేర్పామన్నారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సిద్ధం చేసిన తొలి స్వాట్ బృందం ఈ నెల 3 నుంచి విధుల్లోకి చేరింది. భవిష్యత్తులో స్వాట్ టీమ్‌లను మరింత బలోపేతం చేస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ చెప్పారు.

# భారత్‌లో తగ్గుతున్న జననాల రేటు

## భర్తీ రేటు కన్నా తక్కువగా 1.9 నమోదు

## పరిమిత కుటుంబానికే మొగ్గుచూపుతున్న భార్యాభర్తలు

## స్థిరంగానే కొనసాగుతున్న యువత జనాభా

## దేశ జనాభా 146 కోట్లు.. వచ్చే 40 ఏళ్లలో 170 కోట్లకు

## ఐరాస ప్రపంచ జనాభా నివేదిక-2025లో వెల్లడి

ఆర్థిక పరిస్థితులు.. మానసిక ఒత్తిళ్లు.. పనివేళలు... భార్యాభర్తల మధ్య అవగాహనా లోపం.. వివాహానికి యువత విముఖత ప్రదర్శించడం వంటి అనేకానేక కారణాలతో భారత్‌లో జననాల రేటు అత్యంత వేగంగా పడిపోతోంది. యాభై ఏళ్ల క్రితం సగటున ఐదారుగురు పిల్లలు ఓ కుటుంబంలో ఉండగా, ఇప్పుడు ఒకరు లేదా ఇద్దరితో సరిపెట్టుకుంటున్నారు. ఈ పరిస్థితి భవిష్యత్‌లో జనాభా పెరుగుదలకు సవాల్‌గా మారనుంది. ప్రస్తుతం ప్రపంచ జనాభాలో మనదేశం అగ్రస్థానంలో కొనసాగుతోంది. భారతదేశ జనాభా ఈ ఏడాది 146 కోట్లకు చేరింది. దేశ జనాభా పెరుగుదల, ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని ఐక్యరాజ్యసమితి తన జనాభా నివేదికలో వివరించింది. యూఎన్ఎఫ్‌పీఏకు చెందిన స్టేట్

భారతదేశ జనాభా భర్తీ రేటు కంటే జననాల రేటు తక్కువ ఉందని దానిలో వెల్లడించింది. జనాభా పెరుగుదల, తగ్గుదల సంక్షోభం కాదని, జననాల రేటు తగ్గడమే నిజమైన సంక్షోభమని నివేదిక పేర్కొంది. లక్షలాది మంది ప్రజలు పునరుత్పత్తి లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారని చెప్పింది. జననాల రేటు ***1.9***కి పడిపోయిందని, భర్తీ స్థాయి ***2.1*** కంటే తక్కువగా ఉందని, అంటే జనాభా సంఖ్యను కొనసాగించడానికి కావాల్సిన జననాల రేటులో భారత్ లేదని స్పష్టం చేసింది.

ఆఫ్ వరల్డ్ పాప్యులేషన్ (ఎస్ఓడబ్ల్యూపీ) 2025 నివేదికను విడుదల చేసింది. భారతదేశ జనాభా భర్తీ రేటు కంటే జననాల రేటు తక్కువ ఉందని దానిలో వెల్లడించింది. జనాభా పెరుగుదల, తగ్గుదల సంక్షోభం కాదని, జననాల రేటు తగ్గడమే నిజమైన సంక్షోభమని పేర్కొంది. లక్షలాది మంది ప్రజలు పునరుత్పత్తి లక్ష్యాలను చేరుకోలేకపోతున్నారని చెప్పింది. జననాల రేటు 1.9కి పడిపోయిందని, భర్తీ స్థాయి 2.1 కంటే తక్కువగా ఉందని, అంటే జనాభా సంఖ్యను



కొనసాగించడానికి కావాల్సిన జననాల రేటులో దేశం లేదని స్పష్టం చేసింది. జననాల రేటు మందగించినా.. యువత జనాభా మాత్రం దేశంలో గణనీయంగానే ఉందని తెలిపింది. 0-14 ఏళ్ల వారు 24 శాతం, 10-19 ఏళ్ల వారు 17 శాతం, 10-24 ఏళ్ల వారు 26 శాతం ఉన్నారని వెల్లడించింది. పని చేసే వయసు (15-64)లో ఉన్న వారు 68 శాతం ఉన్నారని వెల్లడించింది. ఇక 65 ఏళ్లు దాటిన వృద్ధులు మొత్తం జనాభాలో 7 శాతంగా ఉన్నారి, ఆయుర్దాయం అంచనా పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధుల సంఖ్య వచ్చే కాలంలో మరింత పెరుగుతుందని అంచనా వేసింది.

## నివేదికలో ముఖ్యాంశాలు..

2025లో ఆయుర్దాయం పురుషులకు 71 ఏళ్లు, మహిళలకు 74 ఏళ్లుగా అంచనా వేశారు. ప్రస్తుతం దేశ జనాభా 146.39 కోట్లు. వచ్చే 40 ఏళ్లలో అది 170కోట్లకు చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరోగమనం ప్రారంభమవుతుంది.

1960లో భారత జనాభా 43.6 కోట్లు. అప్పుడు మహిళలు సగటున ఆరుగురు పిల్లలకు జన్మనిచ్చేవారు. ఇప్పుడు సగటున ఇద్దరు పిల్లలకు మాత్రమే జన్మనిస్తున్నారు. సంతానోత్పత్తికి ఎందుకు వెనకాడుతున్నారో తెలుసుకోవడానికి 14 దేశాల్లో 14 వేల మంది (భారత్

నుంచి 1,048) నుంచి ఐరాస అభిప్రాయాలు సేకరించింది. 38% భారతీయులు ఆర్థిక ఇబ్బందుల వల్ల కోరుకున్నంత మంది పిల్లలకు జన్మనివ్వలేకపోతున్నామని చెప్పారు. అలాగే, ఉద్యోగ భద్రత లేదని 21% మంది, ఇల్లు ఇబ్బంది ఉందని 22% మంది, పిల్లల సంరక్షణకు తగిన సౌకర్యాలు లేవని 18% మంది పేర్కొన్నారు. ఇక అనారోగ్యం కారణంగా 1%, సంతాన సాఫల్యత సమస్యల వల్ల 13%, గర్భిణులకు సంరక్షణ లేమి కారణంగా 14% సంతానోత్పత్తికి దూరంగా ఉన్నారు. భాగస్వామి లేదా కుటుంబం ఒత్తిడి వల్ల అనుకున్నంతమందికి జన్మనివ్వలేకపోతున్నామని 19 మంది చెప్పారు. భవిష్యత్‌పై భయంతో కూడా చాలా మంది పిల్లలకు దూరమవుతున్నారని నివేదిక వెల్లడించింది. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లో జననాల రేటు ఎక్కువగా ఉండగా, ఢిల్లీ, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో భర్తీ రేటు కంటే తక్కువగా ఉంది. దీనికి ఆర్థిక అసమానతలు కారణమని నివేదిక పేర్కొంది. వేగవంతంగా జనాభా మార్పునకు లోనవుతున్న మధ్య ఆదాయ దేశాల జాబితాలో భారత్‌ను ఐరాస ఉంచింది. జనాభా రెట్టింపు అయ్యే సమయాన్ని 79 ఏళ్లుగా అంచనా వేసింది.

> *ఆర్థిక ఇబ్బందుల వల్ల 38% మంది, ఉద్యోగ భద్రత లేదని 21% మంది, ఇల్లు ఇబ్బంది ఉందని 22% మంది, పిల్లల సంరక్షణకు తగిన సౌకర్యాలు లేవని 18% మంది పేర్కొన్నారు. ఇక అనారోగ్యం కారణంగా 1%, సంతాన సాఫల్యత సమస్యల వల్ల 13%, గర్భిణులకు సంరక్షణ లేమి కారణంగా 14% సంతానోత్పత్తికి భారతీయులు దూరంగా ఉన్నారు.*

## మహిళల్లో మార్పు వల్లే..

నివేదిక విడుదల సందర్భంగా యూఎన్ఎఫ్‌పీఏ భారత ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నెర్ మాట్లాడుతూ.. "జననాల రేటు తగ్గించడంలో భారత్ చెప్పుకోదగ్గ ప్రగతి సాధించింది. సగటున ఒక్కో మహిళ 1970లో ఐదుగురు పిల్లలకు జన్మనివ్వగా, ఇప్పుడు ఇద్దరికే జన్మనిస్తున్నారు. మహిళల్లో విద్య, ఆరోగ్య సంరక్షణ పెరగడం దీనికి కారణం. మాతృమరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఇప్పటికి రాష్ట్రాల మధ్య, కులాల్లో, ఆదాయ వర్గాల్లో అసమానతలు అలాగే ఉన్నాయి. ప్రతిఒక్కరికి స్వేచ్ఛ, పునరుత్పత్తిలో సొంత నిర్ణయం ఉన్నప్పుడు జనాభాతో వచ్చే లాభాలు నిజంగా అందుతాయి. పునరుత్పత్తి హక్కులు, ఆర్థిక శ్రేయస్సు కలసి ముందుకెళ్లడాన్ని ప్రదర్శించే సదవకాశం భారత్ ముందు ఉంది" అని పేర్కొన్నారు.

# ఏపీలో తగ్గుతున్న జననాలు, పెరుగుతున్న మరణాలు

విద్య, ఉద్యోగం, కెరీర్ గురించి ఆలోచిస్తూ సంతానం విషయంలో దంపతులు వెనకాడుతున్నందున ఏపీలో జననాల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. ఇదే సమయంలో మరణాల రేటు మాత్రం పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్-2022 (CRS) లెక్కల ప్రకారం రాష్ట్రంలో 2015లో 8,51,499 జననాలు కాగా, 2022కి అవి 7,52,403 మాత్రమే నమోదు అయ్యాయి. 2015లో 3,10,640 మరణాలు సంభవించగా, 2022లో 4,30,838 మరణాలు రికార్డు అయ్యాయి. కొవిడ్ కారణంగా 2021లో అసాధారణ రీతిలో మరణాలు రిజిస్టర్ అయ్యాయి.

మరోపక్క రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం గడిచిన 2 సంవత్సరాల నుంచి జననాలు ఏటా 6 లక్షల్లోపే ఉంటున్నాయి. దీనిపై సీఎం చంద్రబాబు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రభుత్వం స్టడీ చేస్తోంది. ఈ క్రమంలోనే మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 120 నుంచి 180 రోజులకు పెంచారు. ఇద్దరు కంటే తక్కువ పిల్లలు ఉన్నప్పుడు మాత్రమే ఈ సెలవులు వర్తిస్తాయని అప్పట్లో విధించిన షరతును సైతం ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

నిత్యావసరాల ధరలు, ఇంటి అద్దెలు, స్కూల్ ఫీజులు ఏటా పెరిగిపోతున్నాయి. దీనికి తగ్గట్లు జీతాలు రావడం లేదు. ఈ పరిస్థితుల్లో ఒక బిడ్డకు మాత్రమే పరిమితం కావాలన్న ఆలోచన చాలామంది దంపతుల్లో పెరుగుతోంది. మరోవైపు బాగా స్థిరపడిన తర్వాతే పెళ్లి చేసుకోవాలనుకునే వారు కూడా ఎక్కువైపోతున్నారు. దీనివల్ల 28-30 ఏళ్లు వచ్చేవరకూ యువత పెళ్లి చేసుకోవడం లేదు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారు. చదువుల వరకు రాష్ట్రంలో కొనసాగించి, ఉద్యోగాలకు మాత్రం హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్తున్నారు. విదేశాలకు వెళ్లే వారు అక్కడే పెళ్లి చేసుకుని స్థిరపడుతున్నారు. దీంతో రాష్ట్రంలో వృద్ధుల సంఖ్య భారీగా పెరుగుతోంది. యువత సంఖ్య తగ్గిపోతోంది. అదే సమయంలో ఒకరి మీద ఆధారపడి జీవించేవారు పెరుగుతుండటంతో, రాష్ట్ర జనాభా క్షీణిస్తోంది. 2011లో 7.10 శాతంగా ఉన్న రాష్ట్ర జనాభా వృద్ధిరేటు 2021 నాటికి 3.5 శాతంకు పడిపోయింది.

సీఆర్ఎస్ రిపోర్టులో మరిన్ని వివరాలు: సీఆర్ఎస్ రిపోర్టు ప్రకారం ఏపీలో అబ్బాయిల కంటే అమ్మాయిల జననాలు క్రమంగా పెరుగుతున్నాయి. 2017లో ప్రతి 1000 మంది అబ్బాయిలకు 935 మంది అమ్మాయిలు ఉండగా, అది 2022 నాటికి 938గా ఉంది. దేశంలో 2022లో అత్యధికంగా నాగాలాండ్‌లో 1000 మంది అబ్బాయిలకు 1,068 అమ్మాయిలు ఉండగా, ఆ తరువాత అరుణాచల్‌ప్రదేశ్‌లో 1,036, లద్దాఖ్‌లో 1,027 ఉన్నారు. ఇక కనిష్ఠంగా బీహార్‌లో 1000 మంది అబ్బాయిలకు 891 మంది అమ్మాయిలు జన్మించారు. దేశ వ్యాప్తంగా 2021తో పోల్చినట్లయితే 2022లో మరణాలు కోటి నుంచి 86.5 లక్షలకు తగ్గాయి.

# ఓటర్లకు బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి!

## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఓటర్లకు పుట్టిన తేదీ, జన్మించిన ప్రదేశంతో కూడిన ధ్రువపత్రాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఓటరు జాబితాలో అనర్హులు, అక్రమ వలసదారులను ఏరివేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. దీనికిగాను ఓటర్ల జాబితాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను ప్రారంభించింది. 2003లోనే ఎస్ఐఆర్‌ను నిర్వహించారు. అయితే.. అప్పట్లో ఆయా వివరాలు ఇవ్వని వారు ఇప్పుడు తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందని ఈసీ పేర్కొంది. ముఖ్యంగా 1987, జూలై 1కి ముందు జన్మించిన వారు తమ పుట్టిన తేదీ, జన్మించిన ప్రాంతానికి సంబంధించిన రుజువులను ఓటరు జాబితాలో చేర్చాల్సి ఉంటుంది.ఈ ప్రక్రియను బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రారంభించనున్నట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 2003 నుంచే ఈ ప్రక్రియను ప్రారంభించామని.. అప్పట్లో నమోదు కాని వారు ఇప్పుడు ఖచ్చితంగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొంది. 1987 కంటే ముందు జన్మించిన వారు.. తమ పుట్టిన తేదీ, ప్రదేశంతోపాటు భారత పౌరుడనని పేర్కొంటూ స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని అందించాలి. 2004, డిసెంబరు 2 తర్వాత జన్మించిన వారు వారి తల్లిదండ్రుల పేర్లతో కూడిన జనన ధ్రువీకరణ పత్రాలను ఇవాల్సి ఉంటుంది. ఈ సర్టిఫికెట్లను వ్యక్తిగతంగా బీఎల్‌వోలకు, లేదా ఆన్‌లైన్‌లో అయిన సమర్పించవచ్చు. వీటి ఆధారంగా అనర్హులు, అక్రమ వలసదారులను జాబితాల నుంచి తొలగించనున్నట్టు ఈసీ వివరించింది.

# బాలల అశ్లీల వీడియోలు షేర్ చేస్తే ఊచలు లెక్కించాల్సిందే

## తెలంగాణ వ్యాప్తంగా టీజీసీఎస్‌బీ ఆపరేషన్ - 15మంది అరెస్ట్

## చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

చైల్డ్ పోర్నోగ్రఫీపై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. చిన్నారుల అశ్లీల దృశ్యాలతో కూడిన వీడియోల సర్క్యులేషన్‌ను నియంత్రించేందుకు ఓ ఆపరేషన్‌ను నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు 15 మందిని అరెస్ట్ చేశారు. వీరంతా ఆన్‌లైన్‌లో చిన్నారుల అశ్లీల దృశ్యాలను తరచుగా సర్క్యులేట్ చేస్తున్నట్లు గుర్తించారు. టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయెల్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో నమోదయ్యే ఫిర్యాదులతో పాటు నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్ నుంచి వచ్చిన సైబర్ టిప్‌లైన్స్ ఆధారంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. చిన్నారుల అశ్లీల దృశ్యాలను అప్‌లోడ్ చేయడం, సర్క్యులేట్ చేయడం, ఎలక్ట్రానిక్ ఉపకరణాల్లో స్టోర్ చేయడం లాంటి నిషేధిత చర్యలకు పాల్పడుతున్న రిపీటెడ్ అఫెండర్లపై టీజీసీఎస్‌బీలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (సీపీయూ) ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. మొత్తం 57 సైబర్ టిప్‌లైన్లకు సంబంధించి ఫిర్యాదులు రాగా, వాటికి కారకులైన 15మందిని గుర్తించి వారిపై 34 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వారిపై ఐటీ, పోక్సో చట్టాల్లోని రెండు సెక్షన్ల కింద కేసు పెట్టారు. 17 కేసులు టీజీసీఎస్‌బీ హెడ్ క్వార్టర్ పోలీస్ స్టేషన్‌లోనూ, మిగిలిన కేసులు హైదరాబాద్, యాదగిరిగుట్ట, వరంగల్, కరీంనగర్, జగద్గిరిగుట్ట, జగిత్యాల్లోనూ నమోదు చేశారు. ఆ వీడియోల్లో 90 శాతం బాలికలు ఉన్నారు. అలాగే ఎక్కువమంది విదేశీ చిన్నారులుగా గుర్తించారు. ఆ వీడియోలను ఎక్కడ రూపొందించారు. క్రయవిక్రయాలు ఎలా జరిగాయని తెలుసుకో నున్నారు. వాటిని సర్క్యులేట్ చేయడంలో నిందితుల పాత్ర, బాధిత చిన్నారులు ఎవరు వంటి అనేక అంశాలను ఛేదించే ప్రయత్నాల్లో టీజీసీఎస్‌బీ నిమగ్నమైంది. నిందితుల్లో 15 నుంచి 50 ఏళ్లవారే ఎక్కువగా ఉన్నారు. వారిలో ఐఐటీలో చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న యువకుడితో పాటు ఓ బీటెక్ విద్యార్థి ఉండటం గమనార్హం.

# చిన్నారుల అశ్లీల వీడియోలు చూశారంటూ బెదిరింపులు

## ఎన్‌సీఆర్‌పీ పేరుతో ఈ-మెయిల్ పంపుతున్న నేరగాళ్లు
## 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయండి: పోలీసులు



ఆన్‌లైన్‌లో అశ్లీల వీడియోలు చూసే వారినే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు దోపిడీకి తెగబడుతున్నారు. చిన్నారుల అశ్లీల దృశ్యాలు చూసినట్లు ఐపీ అడ్రస్‌ల ద్వారా గుర్తించామని, వివిధ రాష్ట్రాల పోలీసులు డిపార్ట్‌మెంట్, సైబర్ క్రైమ్ యూనిట్ల పేరుతో నకిలీ ఈ-మెయిల్స్, వాట్సప్ లేఖలు పంపిస్తున్నారు. మెయిల్ వచ్చిన 24 గంటల్లోగా స్పందించకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఏకంగా బెదిరింపులకు దిగుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా అశ్లీల వీడియోల చూడటం, వాటిని వ్యాప్తి చేయడం పట్ల నిషేధముంది. ఆ తరహా వీడియోలు చూసినా, ఇతరులకు పంపినా దానిని తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. అయినా సరే వీడియోల వ్యాప్తి మాత్రం ఆగడం లేదు. దీనికితోడు సోషల్ మీడియాలో ఈ తరహా వీడియోలు, యాడ్స్ ఎక్కువయ్యాయి. దీన్ని నేరగాళ్లు వారికి దొరికిన అవకాశంగా మార్చుకుంటున్నారు. అశ్లీల వీడియోలు చూసినా చూడకపోయినా పోలీసులు, ఎన్‌సీఆర్‌పీ పేరుతో లేఖలు పంపి భయపెడుతూ అమాయకులైన ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. లేదంటే అరెస్టు చేస్తామని, ఆ తర్వాత కోర్టులో విచారణ ఉంటుందని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. స్పందించకపోతే స్థానిక పోలీసులకు సమాచారమిస్తే అరెస్టు ఎట్టి పరిస్థితుల్లోనైనా అరెస్టు చేస్తారని భయపెడుతున్నారు. కొందరు పరువు పోతుందని భయపడి నేరగాళ్లు అడిగినంత డబ్బులు పంపిస్తున్నారు. మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరు, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో కంప్లైంట్ చేయాలని పోలీసులు తెలిపారు.

# గాజాలో యుద్ధం తెచ్చిన వినాశనం

## 28వేలకు పైగా మహిళలు, బాలికల మృతి

## యుఎన్ ఉమెన్ తాజా విశ్లేషణ

2023 అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి గాజాలో 28,000 మందికి పైగా మహిళలు మరియు బాలికలు మరణించారని యుఎన్ ఉమెన్ అంచనా వేసింది - అంటే ఇజ్రాయెల్ దళాల దాడుల్లో సగటున గంటకు ఒక మహిళ మరియు ఒక బాలిక మరణించారు. ఈ గణాంకాలు సంఘర్షణ యొక్క విచ్ఛిన్నమైన మానవ మరణాన్ని మరియు చాలా త్వరగా కోల్పోయిన జీవితాలను మరియు భవిష్యత్తును నొక్కి చెబుతున్నాయి. నవంబర్ 2023లో ఇజ్రాయెల్ మరియు పాలస్తీనా మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ సమయంలో, పాలస్తీనియన్ పౌరులు ఖుజా పట్టణంలోని తమ ఇళ్లకు తిరిగి వచ్చారు, గాజాలో ఇజ్రాయెల్ బాంబు దాడిలో ధ్వంసమైన ఇళ్లను పరిశీలించారు. మార్చి 2025లో కాల్పుల విరమణ కుప్పకూలినప్పటి నుండి, గాజాలో పరిస్థితులు మరింత దిగజారాయి, దాదాపు తొమ్మిది వారాలుగా మానవతా సహాయంపై కొనసాగుతున్న దిగ్బంధనం దీనికి కారణం. గాజాలోని మొత్తం జనాభాకు తగినట్లుగా ఆహారం మరియు నిత్యావసర సామాగ్రి లేకుండా పోతోంది, కరువు ప్రమాదాలు పెరుగుతున్నాయి. దీని అర్థం ప్రతి స్త్రీ మరియు బాలిక తీవ్ర స్థాయిలో ఆకలిని ఎదుర్కొంటున్నారు. మహిళలు మరియు బాలికలు చిక్కుకుపోయారు, నిలువ నీడ కోల్పోయారు, పెరుగుతున్న ప్రసూతి మరణాల రేటు, భద్రత మరియు రక్షణ యంత్రాంగాల తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్నారు. ఈ దారుణ పరిస్థితులు ఉన్నప్పటికీ, యుఎన్ ఉమెన్ గాజాలోని మహిళల నేతృత్వంలోని పౌర సమాజ సంస్థలతో కలిసి పనిచేస్తూ, బాధిత జనాభాకు అవసరమైన సేవలు మరియు సహాయాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ వారి సమస్యల స్థాయి ప్రస్తుత సామర్థ్యం లేదా వనరులను మించిపోయింది. మానవతా సహాయం, నిధుల లభ్యతలో తక్షణ గణనీయమైన పెరుగుదల లేకపోవడంతో లెక్కలేనన్ని జీవితాలు జీవన్మరణ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. తక్షణ కాల్పుల విరమణ, అడ్డంకులు లేని మానవతావాద ప్రాప్యతను వెంటనే పునరుద్ధరించడం మరియు బందీలను మరియు ఏకపక్షంగా నిర్బంధించబడిన వారిని బేషరతుగా విడుదల చేయడం కోసం పిలుపునిచ్చేందుకు యుఎన్ సెక్రటరీ జనరల్‌తో యుఎన్ ఉమెన్ మహిళలు చర్చలు జరుపుతోంది.

# కిడ్నాప్ అయిన బాలిక కోసం వెళితే
# పోలీసులపై కర్రలతో దాడి

### మెదక్ జిల్లా చేగుంటలో ఘటన
### ఎస్ఐతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలు
### అతికష్టంమీద నిందితులను స్టేషన్‌కు తరలింపు

నెల రోజుల కిందట ఓ బాలిక అపహరణకు గురైంది. తన ఆచూకీ కనుగొనేందుకు వెళ్లిన పోలీసులపై మూకుమ్మడి దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ ఘటన మెదక్ జిల్లా చేగుంట మండలం బి.కొండాపూర్‌లో బుధవారం రాత్రి కలకలం రేపింది. చేగుంట ఎస్సై చైతన్యరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన బాలిక అపహరణకు గురైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆమె మెదక్ మండలం పాతూరులో ఉన్నట్లు తెలిసింది. అక్కడివెళ్లి ఓ అనుమానితుణ్ని పట్టుకుని విచారించారు. దీంతో ఆ బాలిక చేగుంట మండలం బి.కొండాపూర్‌లోని బ్యాగరి సురేష్ వద్ద ఉందని అతను వెల్లడించారు. అనుమానంతో పోలీసులు అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో సురేష్ ఇంటికెళ్లిన బాలిక ఎక్కడని అడిగారు. తాము పోలీసులమని గుర్తింపు కార్డు చూపించారు. 'ఆ అమ్మాయి మా వద్ద ఎందుకుంటుంది. ఒకవేళ ఉన్న మీకెందుకు చెప్పాలి అంటూ' సురేష్, అతని తండ్రి చంద్ర దురుసుగా మాట్లాడారు. దీంతో మైనర్‌ను దాచిపెడితే కేసులవుతాయని తెలిపారు. మాపైనే కేసు పెడతారా మిమ్మల్ని చంపేస్తామంటూ చంద్రం, సురేష్, వారి బంధువులు రత్నవ్వ, వెంకటస్వామి, సంజీవ్‌లు కలిసి పోలీసులపై కర్రలతో అందరూ కలిసి విరుచుకుపడ్డారు. దాడిలో ఎస్సైతో పాటు మరో ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. కానిస్టేబుల్ శరత్‌చంద్ర తల నుంచి రక్తం కారుతుండడంతో వెంటనే గ్రామంలోని మాజీ సర్పంచి ఇంటికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు గ్రామానికి చేరుకొని నిందితులను వాహనంలో తీసుకెళు ్న్న క్రమంలో అదే కుటుంబానికి చెందిన బ్యాగరి సుప్రియ, మైసయ్య, రాజమల్లవ్వలు అడ్డుకొని వాహనం ఎదుట బైఠాయించారు. అతికష్టమ్మీద నిందితులను చేగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎస్సై షేక్‌జుబేర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బ్యాగరి సురేష్, చంద్రం, రత్నవ్వ, సంజీవ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నలుగులు పరారీలో ఉన్నారు.

# బిచ్చగాళ్లు లేని నగరంగా హైదరాబాద్

### జిహెచ్ఎంసి స్పెషల్ డ్రైవ్ - 221మంది గుర్తింపు

### 19మంది షెల్టర్‌హోమ్‌లకు.. మిగిలినవారిని కుటుంబాలకు అప్పగింత



గేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాచకులు లేని వీధి కార్యక్రమంతో నగరంలోని నిరాశ్రయులకు కొత్త ఆశను ఆవిష్కరించింది. ఇప్పటివరకు 221 మందిని తరలించి, వారికి ఆశ్రయం కల్పిస్తోంది. ఈ చొరవ బషీర్‌బాగ్, నాంపల్లి వంటి ప్రధాన ప్రాంతాల్లో సామాజిక సంక్షోభాన్ని తగ్గించేందుకు కృషి చేస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తాజాగా యాచకులు లేని నగరం కార్యక్రమాన్ని ప్రారంభించింది, ఇది నగరంలోని నిరాశ్రయులు, వదిలివేయబడిన వ్యక్తుల కోసం ఒక ముఖ్యమైన చర్యగా నిలిచింది. ఈ కార్యక్రమం ప్రారంభమైననుండి ఇప్పటివరకు 221 మంది వ్యక్తులను గుర్తించి, తరలించారు. ఈ డ్రైవ్ ప్రధాన లక్ష్యం బషీర్‌బాగ్, సెక్రటేరియట్, నాంపల్లి, బేగంబజార్ వంటి రద్దీగా ఉన్న ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్‌ల నుండి యాచకులను తొలగించడం. ఈ ప్రాంతాల్లో అధికారులు ఇప్పటికే యాచకులను గుర్తించే పనిని మొదలుపెట్టారు. ఈ వ్యక్తులను జిహెచ్ఎంసి నిర్వహించే షెల్టర్ హోమ్‌లకు తరలిస్తున్నారు లేదా వారి కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రక్రియను కూడా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, పౌరసంఘం అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం గత రెండు నుండి మూడు రోజులుగా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రధాన జంక్షన్‌లు , మతపరమైన ప్రదేశాల్లో భిక్షాటన చేసే వారిని గుర్తించడం, వారికి వైద్య పరీక్షలు నిర్వహించడం, తర్వాత పోలీసుల సహకారంతో షెల్టర్ హోమ్‌లకు తరలించడం ఈ కార్యక్రమంలో భాగంగా జరుగుతోంది. ఈ 221 మంది వ్యక్తులలో 173 మంది పురుషులు, 37 మంది మహిళలు, 11 మంది పిల్లలు ఉన్నారు. వీరిలో 19 మందిని షెల్టర్ హోమ్‌లకు తరలించగా, మిగిలిన వారిని కౌన్సెలింగ్ ద్వారా వారి కుటుంబాలకు సురక్షితంగా తిరిగి అప్పగించారు. ఈ ప్రక్రియను కొనసాగిస్తామని, ఫుట్‌పాత్‌లపై నివసించే వారిని మరియు యాచకులను ఆశ్రయ గృహాలకు లేదా వారి కుటుంబాలకు తరలించే పని కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జైలుశిక్ష, జరిమానా



స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా జైలుశిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా అధికారి డాక్టర్ రజిత అధ్యక్షతన పీసీపీఎన్‌డీటీ అడ్వైయిజరీ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడారు. గర్భస్థ పూర్వ పిండ నిర్ధారణలు, భ్రూణ హత్యలు నివారించాలని, గర్భస్థ శిశువులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలను నిషేధించారని, పీసీపీఎన్‌డీటీ యాక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా నడిపే స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు చట్ట ప్రకారం వారిపై రూ.50వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ప్రతి గర్భిణీ స్కానింగ్ వివరాలను ఫామ్-ఎఫ్‌లో పొందుపరుస్తూ వారి వివరాలను రెండు సంవత్సరాల వరకు స్కానింగ్ హార్డ్ డిస్క్‌లో నిల్వ ఉంచాలన్నారు. స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు సరైన స్కానింగ్ రిపోర్ట్లు గర్భిణులకు సరైన రక్తపరీక్షల రిపోర్ట్లు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డీపీఆర్‌వో శ్రీధర్, వైద్యులు అనిత, రామకృష్ణ, సంతప్, ఎన్జీవో అధ్యక్షుడు చింతోజు భాస్కర్, లీగర్ అడ్వయిజర్ శాంతిప్రకాష్‌శుక్ల, ఝాన్సీలక్ష్మి, రామానుజమ్మ, డిప్యూటీ డెమో రాజకుమార్, హెచ్‌ఈ బాలయ్య, మహేష్ పాల్గొన్నారు.



# డ్వాక్రా మహిళల పిల్లల చదువులకు భరోసా

## 4% వడ్డీకే స్త్రీనిధి నుంచి రూ.లక్ష రుణం

## ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా అమలు

## ఏడాదికి రూ.200 కోట్లు ఖర్చు చేసేలా ప్రతిపాదనలు

డ్వాక్రా మహిళల పిల్లల చదువులకు భరోసానిచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పథకానికి రూపకల్పన చేసింది. పిల్లల విద్యావికాసానికి దోహదపడేందుకు 4 శాతం వడ్డీకే రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పథకానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా నామకరణం చేసిన ప్రభుత్వం ఏటా 200 కోట్లు ఖర్చు చేసేలా ప్రతిపాదనలను సిద్ధం చేసింది. వాళ్ల పిల్లల చదువులకు చేయూతనిచ్చేలా 4 శాతం అంటే 35 పైసల వడ్డీకే రుణాలు అందించేలా కొత్త పథకానికి రూపకల్పన సిద్ధం చేసింది. ఈ పథకం కింద గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ-సెర్ప్ పరిధిలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా 10 వేల నుంచి లక్ష రూపాయల

వరకు రుణం అందించనున్నారు.  పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రుల చేతిలో డబ్బులు లేక బయట అధిక వడ్డీలకు తెచ్చి అప్పులపాలవుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వారికి అండగా నిలిచేందుకు ఈ సరికొత్త పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా నామకరణం చేస్తూ అధికారులు ప్రతిపాదనలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. కేజీ నుంచి పీజీ వరకు ఈ పథకాన్ని అమలుచేయనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు వర్తింపజేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా త్వరలో ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చేలా అధికారులు కసరత్తును పూర్తిచేశారు. స్త్రీనిధి నుంచి రుణంగా తీసుకునే మొత్తాన్ని పిల్లల చదువుకే వినియోగించాలి. వారి ఫీజు చెల్లింపులు, పుస్తకాలు, యూనిఫామ్ వంటి వాటి కొనుగోలుకు వెచ్చించవచ్చు. సాంకేతిక విద్యలో అవసరాలకు ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుంది. నివాస ప్రాంతం నుంచి దూరంగా ఉండే పాఠశాలలకు వెళ్లేందుకు సైకిళ్ల కొనుగోలుకు అనుమతిస్తారు. రుణం మొత్తాన్ని ఎందుకోసం వినియోగించామో సంబంధిత రశీదును స్త్రీనిధి అధికారులకు అందించాలి. రుణ మొత్తాన్ని వాయిదాల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. తీసుకున్న మొత్తానికి అనుగుణంగా కనిష్ఠంగా 24 నెలల నుంచి 36 నెలల వరకు చెల్లించే వెసులుబాటు కల్పిస్తారు. ఎన్టీఆర్ విద్యా సంకల్పం పథకానికి ఏడాదికి రూ.200 కోట్ల రూపాయలను ఖర్చు చేసేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు.



## ఇండియన్ ఆల్కహాల్ సర్వే

# మందు'భామలు' పెరుగుతున్నారు!



## అగ్రస్థానంలో అరుణాచల్ ప్రదేశ్

## నాలుగో స్థానంలో తెలంగాణ

అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడుతున్న మహిళలు మద్యం విషయంలోనూ మేము సైతం అంటున్నారు. మందుబాబుల కంటే మేమేం తక్కువ అంటూ మద్యం బాటిళ్లు ఎత్తి గట గటా తాగేస్తున్నారు. ఇండియన్ ఆల్కహాల్ సర్వే-2025 ప్రకారం భారతదేశంలో పురుషుల కంటే ఎక్కువగా మద్యం సేవిస్తున్న రాష్ట్రాలు ఏవో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. మగమహారాజులే అత్యధికంగా ఆల్కహాల్ సేవిస్తారనే అని అభిప్రాయాన్ని ఇకపై మార్చుకోక తప్పదేమో! హైదరాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో నివసించే యువతలో ఈ కల్చర్ బాగా పెరిగిపోతోంది. కానీ, ఇండియన్ ఆల్కహాల్ సర్వే-2025 ప్రకారం భారతదేశంలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే మహిళలే పురుషుల కంటే అధికంగా మందు కొడుతున్నారు. ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అస్సాం టాప్-3లో ఉండగా.. తెలంగాణ నాలుగో స్థానంలో ఉంది. తర్వాతి స్థానాల్లో జార్ఖండ్, అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్ ఉన్నాయి.

బీర్, విస్కీ, వైన్, వోడ్కా మొదలైన ఆల్కహాల్ ఆధారిత పానీయాలు సేవించే వారి సంఖ్య ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. వారాంతాల్లో పార్టీలు, పబ్‌లు, అఫిషియల్, వ్యక్తిగత వేడుకల్లో మద్యపానీయాలు కామన్‌గా కనిపిస్తున్నాయి. మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో వయసు, జెండర్‌తో సంబంధం లేకుండా మద్యం తాగే సంస్కృతి నానాటికీ ఎక్కువవుతోంది. ఇండియాలో కేవలం మగాళ్లే మద్యపాన ప్రియులనే అభిప్రాయం

చాలామందిలో ఉంటుంది. కానీ, అనేక రాష్ట్రాల్లో మహిళలూ ఈ విషయంలో పోటీ పడుతున్నారు. ముఖ్యంగా పలు గిరిజన ప్రాంతాల్లో అనాది కాలం నుంచి సంప్రదాయ మద్యం సేవించే అలవాటు ఉండటమే ఒక కారణం.

## మహిళలు అత్యధికంగా మద్యం సేవించే రాష్ట్రాలు ఇవే

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-21 ప్రకారం, మహిళల్లో మద్యపానం పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. స్థానిక సంప్రదాయాలు, మారుతున్న జీవనశైలి, సామాజిక సంస్కృతులు మారడం, ఒత్తిడి వల్ల స్త్రీలు మద్యం వైపు మళ్లుతున్నారని తేలింది.

ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న భారత రాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్. ఇక్కడి మహిళల్లో మద్యం సేవించే రేటు 24.2%.

సిక్కింలో 16.2% మంది మహిళలు మద్యం సేవిస్తున్నారు. వారు చాంగ్ అనే ప్రసిద్ధ స్థానిక బీరును తాగడానికి ఇష్టపడతారు.

ఈ జాబితాలో అస్సాం మూడవ స్థానంలో ఉంది. ఇక్కడ 7.3% మహిళలు మద్యం సేవిస్తారు. విస్కీ ఎక్కువగా తాగుతారు.

తెలంగాణలో 6.7% మంది మహిళలు మద్యం సేవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ మహిళల్లో ఈ రేటు ఎక్కువగా ఉంది. వేడుకలు, ఒత్తిడితో కూడిన పరిస్థితులలో మద్యం వినియోగం పెరిగేందుకు దారితీస్తున్నాయి.

జార్ఖండ్‌లో జరిపిన ఒక అధ్యయనంలో 6.1% మంది మహిళలు మద్యం సేవిస్తున్నారు. అనేక గిరిజన వర్గాలలోని సాంస్కృతిక ఆచారాలే ఇందుకు కారణం.



# ప్రపంచంలో
# బడికెళ్లని పిల్లలు 27.2 కోట్లు

ప్రపంచవ్యాప్తంగా పాఠశాలకు వెళ్లని పిల్లల సంఖ్య ప్రస్తుతం దాదాపు 27.2 కోట్లుగా ఉందని ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ టీమ్ (జీఈఎం) తాజా నివేదిక పేర్కొంది. ఇది గత అంచనాల కంటే 2.1 కోట్లు ఎక్కువని తెలిపింది. ప్రాథమిక పాఠశాల వయస్సు పిల్లల్లో 11 శాతం మంది (7.8 కోట్లు), లోయర్ సెకండరీ స్కూల్ వయస్సు కౌమారదశ పిల్లల్లో 15 శాతం మంది (6.4 కోట్లు), అప్పర్ సెకండరీ స్కూల్ వయస్సు వాళ్లలో 31 శాతం మంది (13 కోట్లు) పాఠశాలకు దూరంగా ఉన్నారని వెల్లడించింది. పాఠశాలకు వెళ్లని పిల్లల పెరుగుదలకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని పేర్కొంది. 80 లక్షల మంది (38 శాతం) పెరుగుదలకు కొత్త ఎన్‌రోల్‌మెంట్, అటెండెన్స్ డేటా లేకపోవడం కారణమని పేర్కొంది. 2021లో అఫ్గానిస్థాన్‌లో సెకండరీ విద్యలో చేరే విద్యార్థినులపై విధించిన నిషేధం కూడా ఇందుకు దోహదం చేసిందని వెల్లడించింది. మరోవైపు అప్‌డేట్ చేసిన యూఎన్ జనాభా అంచనాల కారణంగా మరో 1.3 కోట్ల మంది (మిగతా 62 శాతం) పెరిగారని, ఇది మరొక కారణమని తెలిపింది.



# భార్యను హత్య చేసి.. సంచీలో కుక్కి.. ఆర్టీసీ బస్సులో వదిలేసిన కిరాతకుడు

## 20ఏళ్ల తర్వాత భర్తను అరెస్టుచేసిన పోలీసులు

భార్యను హత్య చేసి పరారీలో ఉన్న భర్తను 20 ఏళ్ల తర్వాత పట్టుకున్నారు పోలీసులు. 49 ఏళ్ల వయసులో హత్య చేసి పరారీలో ఉన్న నిందితుడిని 75ఏళ్ల వయసులో పట్టుకున్నారు. ఈ ఘటన కర్ణాటకలోని కొప్పాల్ జిల్లాలోని గంగావతిలో జరిగింది. భార్యను హత్య చేసిన నిందితుడు మృతదేహాన్ని సంచీలో పెట్టి బస్సులో వదిలేసి వెళ్లాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా ఆ సమయంలో పోలీసులు నుంచి తప్పించుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. రాయచూర్ జిల్లాకు చెందిన హనుమంత్ హుసేన్నప్ప ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసేవారు. 2000లో కొప్పాల్ తాలుకాకు చెందిన రేణుకమ్మను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత గంగావతిలో గుండమ్మ క్యాంప్‌లో ఇల్లును నిర్మించుకుని ఉంటున్నాడు. కానీ, భార్యను ఎప్పుడూ అనుమానిస్తూనే ఉండేవాడు. ఈ క్రమంలోనే 2002లో భార్యపై అనుమానంతో రేణుకమ్మను హత్యచేసి మృతదేహాన్ని సంచీలో వేశాడు. ఆ తర్వాత గంగావతి నుంచి బళ్లారి వెళ్తున్న బస్సులో పెట్టి వెళ్లిపోయాడు. అనంతరం కండక్టర్ సంచిని తనిఖీ చేయగా అందులో మహిళ మృతదేహం కనిపించింది. దీంతో వెంటనే సమీపంలోని కాంప్లీ పోలీసులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేశారు.

ఈ ఘటన గంగావతిలో జరగడంతో కాంప్లీ పోలీస్ స్టేషన్ నుంచి అక్కడికే బదిలీ చేశారు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరుపరిచారు. విచారణలో భాగంగా 2006లో కోర్టుకు తీసుకురాగా పోలీసుల నుంచి తప్పించుకున్నాడు. 2002లో 49 ఏళ్ల వయసులో భార్యను హత్య చేసిన హుస్సేన్నప్ప అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. ఇటీవలె సిర్వారా తాలుకాలోని అంజూర్ గ్రామంలో హనుమంత్ ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, గత ఆరు నెలలుగా అతడి కదలికలను గమనిస్తూ వచ్చారు. దాదాపు రెండు దశాబ్దాలుగా పరారీలో ఉన్న 75 ఏళ్ల వయసులో ఉన్న హనుమంతును ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు.

# దివ్యాంగుల కోసం రవాణా వ్యవస్థలో విస్తృత ఏర్పాట్లు

## బస్సులు, మెట్రోల్లో వీల్‌చైర్‌కు స్థలం

## రైళ్లు, విమానాల్లోనూ సదుపాయాలు

## ప్రతిపాదనలతో ముసాయిదా సిద్ధం



రవాణా వ్యవస్థలో దివ్యాంగులకు మరిన్ని సదుపాయాలు కల్పించడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. దీనికి సంబంధించి ముసాయిదా మార్గదర్శకాలు రూపొందించారు. 'ట్రాన్స్‌పోర్టు యాక్సెసబిలిటీ ఫ్రేమ్‌వర్క్' పేరుతో స్ట్రాటజిక్ యాక్సెసబిలిటీ సెల్-రైట్స్ ఆఫ్ రైడర్స్ (ఎస్ఏసీ-ఆర్ఆర్) తయారు చేసిన ఆ ముసాయిదాపై అభిప్రాయాలను సామాజిక న్యాయం, సాధికారత శాఖ పరిధిలోని దివ్యాంగుల సాధికారత విభాగం (డీఈపీడబ్ల్యూడీ) సేకరిస్తోంది. వాటాదారులు, సాధారణ ప్రజల నుంచి సలహాలు, సూచనలు ఆహ్వానించింది. ఈ పక్రియ పూర్తయిన తర్వాత తుది మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. ఇక ముసాయిదాలో టికెట్ బుకింగ్ నుంచి

బోర్డింగ్ వరకు దివ్యాంగుల కోసం బస్సులు, రైళ్లు తదితర రవాణా వ్యవస్థలో విస్తృత మార్పులు చేయాలని సూచించారు. బస్సులు, మెట్రో రైళ్లలో వీల్ చైర్ కోసం కచ్చితంగా స్థలం కేటాయించాలని, స్టేషన్లలో మెట్లులేని టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అలాగే ర్యాంపులు నిర్మించాలని, విమాన, రైలు, రోడ్డు ట్రాన్స్‌పోర్టు వ్యవస్థలో శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు.

ముసాయిదాలో ప్రతిపాదించిన చాలా అంశాలు మార్చకూడనివిగా పేర్కొన్నారు. అంటే ఒక్కసారి మార్గదర్శకాలు అమల్లోకి వచ్చిన తర్వాత వాటిలో మార్పులు చేర్పులు చేయడానికి అవకాశం ఉండదు. దివ్యాంగుల హక్కుల చట్టం-2016ను అనుసరించి పలు మార్పులు సూచించారు.

- సెంట్రల్ స్కీం కింద తీసుకునే కొత్త బస్సుల్లో కచ్చితంగా లోఫ్లోర్ ప్రవేశద్వారం ఉండాలి. అలాగే ర్యాంపులు, సేఫ్టీ బెల్టులు, వీల్ చైర్ స్థానం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

- ఇప్పటికే ఉన్న పీఎం ఈబస్ సేవ, టైప్ 3 ఇంటర్‌సిటీ వంటి బస్సుల్లో చిన్న లిఫ్టులు లేదా బ్రిడ్జి ర్యాంపులు ఏర్పాటు చేయాలి. ప్రతి బస్సులో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా నాలుగు సీట్లు కేటాయించాలి. వాటికి సీటు బెల్టులు ఉండాలి.

- మెట్రో, సాధారణ రైళ్ల ఫ్లాట్‌ఫారాల్లో రబ్బర్ గ్యాప్ ఫిల్లర్స్ ఏర్పాటు చేయాలి. అలాగే వీల్ చైర్లు పట్టేలా డోర్లు వెడల్పు చేయాలి.

- దూరప్రయాణ రైళ్లలో కనీసం ఒక కోచ్‌లో దివ్యాంగులు వీల్‌చైర్ ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే టైప్-ఏ టాయిలెట్ కూడా అందుబాటులో ఉండాలి.

- ఎయిర్‌పోర్టుల్లో కూడా పార్కింగ్ నుంచి చెకిన్ వరకు స్టెప్-ఫ్రీ యాక్సెసబిలిటీ ఉండాలి. దివ్యాంగులు కూర్చునేందుకు వీలుగా ప్రత్యేక సీట్లను ఏర్పాటు చేయాలి. అలాగే దివ్యాంగుల పరికరాలు పెట్టుకునేందుకు తగిన స్థలం కేటాయించాలి.

- ట్యాక్సీలు, ఈ రిక్షాలు నడిపే సంస్థలు కూడా కొన్నింటిని దివ్యాంగులకు అనుకూలంగా మార్చాలి. రోప్ వేలను, ఫెర్రీలను కూడా ఈ పరిధిలోకి తీసుకొచ్చారు.

- ఫిర్యాదుల కోసం యాప్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలను అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దాలి. మార్పులు చేర్పులకు అనుగుణంగా వాహన చట్టం, అర్బన్ బస్ నిర్మాణం తదితర నిబంధనలు వెంటనే మార్చాలి.



# Form - IV
## (See Rule 8)

Statement about ownership and other particulars of the UDBHAVA Telugu Monthly, Hyderabad, as required under Rule 8 of the Registration of News Paper (Central) Rules, 1956.

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | Hyderabad |
| 2. Periodicity of Publications | : | Monthly |
| 3. Printer's Name | : | M. Madhava Vasu |
| Whether Citizen of India? | : | Yes |
| Address | : | 1-24-21/4, (24-387), Plot No.1,<br>Sri Sai Nagar, Lothukunta,<br>Alwal, Secunderabad - 500 015 |
| 4. Publisher's Name | : | M. Madhava Vasu |
| Whether Citizen of India? | : | Yes |
| Address | : | 1-24-21/4, (24-387), Plot No.1,<br>Sri Sai Nagar, Lothukunta,<br>Alwal, Secunderabad - 500 015 |
| 5. Editor's Name | : | M. Madhava Vasu |
| Whether Citizen of India? | : | Yes |
| Address | : | 1-24-21/4, (24-387), Plot No.1,<br>Sri Sai Nagar, Lothukunta,<br>Alwal, Secunderabad - 500 015 |
| 6. Name and address of Individuals who own the Newspaper | : | M. Madhava Vasu |
| | : | 1-24-21/4, (24-387), Plot No.1,<br>Sri Sai Nagar, Lothukunta,<br>Alwal, Secunderabad - 500 015 |

I, M. Madhava Vasu, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

**M. Madhava Vasu**
(Publisher)